# జ్ఞానామృతం

Vol 17 Issue 10
January 2022
Price Rs
Pages 36



పిల్లలూ! సమయం గడిచిపోతోంది, అవ్యక్తస్థితిలో
అవ్యక్తవతనానికి రండి. [ అవ్యక్త స్మృతిదివసం 18జనవరి ]

























1.మోండామార్కెట్(సికింద్రాబాద్): మౌంట్‌ఆబూనుండి విచ్చేసిన రాజయోగి బి.కె.దిల్‌రెడ్డిగారిని సన్మానించిన అనంతరం బి.కె.సరోజబెహన్‌జీ, బి.కె.ఉమగారు, బి.కె.సుజాతగారు. 2.ఓంశాంతినగర్(కడప):జాతీయరైతుదినోత్సవం కార్యక్రమానికివిచ్చేసిన డిపిఎమ్ నాగరాజుగారితోపాటు రైతులనుసన్మానిస్తూ బి.కె.గీతాబెహన్‌జీ.బి.కె.ప్రదీపగారు. 3.కొత్తగూడెం: సింగరేణి33వ ఆవిర్భావదినోత్సవం సందర్భంగా సింగరేణివారి ద్వారా ఏర్పాటుచేసే ఎగ్జిబిషన్‌లో బ్రహ్మకుమారీస్ స్టాల్‌ను ప్రారంభిస్తున్న డైరెక్టర్ బలరామ్‌గారికి ఈశ్వరీయ కానుకనిస్తూ బి.కె.మహేశ్వరిగారు, 4.పార్వతీపురం(విజయనగరం): దీపావళి కార్యక్రమంలో దీపప్రజ్వలనచేస్తూ బి.కె.జ్ఞానరత్నంగారు. 5.చీపురుపల్లి(విజయనగరం): జాతీయరైతు దినోత్సవ సందర్భంగా సేంద్రియవ్యవసాయం చేస్తున్న ఆదర్శరైతులును సన్మానిస్తున్న బి.కె.శాంతిగారు, కార్యక్రమానికి హాజరైన ఉపసర్పంచ్ బెల్లనశ్రీదేవిగారు. 6.ప్రత్తిపాడు (తూ॥గో): జాతీయరైతు దినోత్సవ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన నాగేశ్వర్‌రావు(ఎడి), గంగాధర్‌గారు(ఏఓ), గవర్నమెంట్‌హాస్పిటల్‌చైర్మన్ రెడ్డినాయుడుగారు, ఆర్గానిక్‌ఫార్మింగ్ హెడ్ మల్లీశ్వరిగారు విచ్చేశారు, కార్యక్రమంలో రైతులను సన్మానించిన అనంతరం బి.కె.లక్ష్మిగారు, బి.కె.సుధగారు. 7.పెద్దపలిమి(అమరావతి): జాతీయరైతు దినోత్సవంలో రైతులను సన్మానిస్తూ బి.కె.మానసగారు,బి.కె.రత్నగారు. 8.రాయపూడి(అమరావతి): జాతీయరైతు దినోత్సవంలో రైతులకు శాశ్వతయోగిక్‌వ్యవసాయం గురించి వివరించిన అనంతరం బి.కె.జయగారు, బి.కె.శిరీషగారు.




పాఠక మహాశయులకు

**నూతన సంవత్సరం మరియు సంక్రాంతి శుభాకాంక్షలు**

- ప్రధాన సంపాదకులు


# GYANAMRUTHAM

TELUGU MONTHLY MAGAZINE

VOL.17 ISSUE 10 JANUARY 2022


## జ్ఞానసూచిక


- సంపాదకీయం
  విపరీతధోరణులపై విజయం ... 4
- సంకల్పాల నిగ్రహం ... 6
- సంజయుని కలం:
  ఇంద్రియవిజేత ... 8
- బాబా సమానస్థితి ... 10
- జ్ఞానపదులు ... 10
- పురుషార్థమే ప్రాలబ్దం ... 12
- అంతరంగం శీర్షిక:
  ప్రభోదాత్మకం ... 14
- మహాన్ భాగ్యవాన్‌బ్రహ్మబాబా ... 15
- అలౌకిక అనుభవం ... 18
- కథామృతం:
  వినయం ... 20
- స్నేహంలో సహనం ... 21
- అద్భుతజీవనయాత్ర ... 24
- బ్రహ్మబాబా స్థిరమైనస్థితి ... 27
- అంతరంగం శీర్షిక:
  ప్రయోగాత్మకం ... 29
- ఎదర్కొనేశక్తి ... 30
- కర్మలఖాతా ... 32
- చాణక్యనీతి ... 34



**"GYANAMRUTHAM" Telugu Monthly Magazine**

Editor : **Rajyogini B.K. Saroja**

**PRAJAPITA BRAHMA KUMARIS ISHWARIYA VISHWAVIDYALAYA**

H.Q.: Mount Abu, Rajasthan, India

**B.O. :** # 7-1-406, Monda Market, Secunderabad - 500 003.

Phone : 040-2771 2444 E-mail : **mondabk@gmail.com**


**గమనిక:**

చందాదారులుగా చేరదలచుకున్నవారు తమ **చందాలను** **యం.ఓ. / డి.డి. / నగదు** ద్వారా **"GYANAMRUTHAM"** పేరిట మాత్రమే పంపగలరని మనవి.

**సంవత్సర చందా : రూ.100/-మాత్రమే**


ప్రధాన సంపాదకులు : **బి.కె. సరోజ బెహన్**

సహ సంపాదకులు: **బి.కె. ప్రేమ్‌కుమార్**

# విపరీత ధోరణులపై విజయం



ఒక్కొక్క మానసిక స్థితికి
ఒక ప్రత్యేకమైన కారణం
మన మనసులోనే ఉంది.
మనసులోని విచారాన్ని
తొలగించుకోవాలంటే
దాని స్వభావాన్ని అర్థంచేసుకొని
హానికరమనిపిస్తే వెంటనే
సరిదిద్దుకోవాలి.
ముఖ్యంగా ఉదాసీనత
మనసంకల్పశక్తిని
చచ్చుబడేలాచేసి జీవితంలో
పురోగతి లేకుండా చేస్తుంది.
ప్రతి మానవాత్మ
శక్తివంతం కావాలంటే
సృజనాత్మకమైన
ఆలోచనా విధానం
అలవరచుకోవాలి.



నేటి ప్రపంచంలో ప్రతి సాధారణ మానవుని నుండి సంపన్నుని వరకు సమస్యలు, అశాంతి, అలజడులు లేనివారెవరూ లేరనేది సర్వులకు విదితమే అయినా ప్రతిఒక్కరూ ఏదోవిధంగా దేనినైనా ఆధారం చేసుకొని విముక్తిపొందాలను కుంటారు. అందుకే “ శతకోటి దరిద్రాలకు అనంతకోటి ఉపాయాలని” సామెత వచ్చింది. అందులో సర్వశక్తివంతుడైన పరంపిత శివపరమాత్మ గీతాజ్ఞానదాతయై మానవాత్మలకు నేర్పించిన ఆత్మజ్ఞాన సహజరాజయోగములే సర్వోన్నతమైన ఉపాయం.

విపరీతమైన మానసిక స్థితులు తీవ్రమై ప్రతికూల భావాలు ఏర్పడినపుడు మనసు కామ, క్రోధ, లోభ మోహ మరియు ఈర్ష్యా ద్వేషాలవంటి స్థితులలో (మూడ్స్) ప్రభావితమవుతుంది. ఆమూడ్స్ ఏమిటో మనకు తెలిసినా వాటినంత సులువుగా నిర్వచించలేము. ఈ విపరీతమైన మానసిక స్థితుల్లో మనప్రవర్తన సహజంగా ఉండదు. అయితే మనమొక మనిషిలా ప్రవర్తించము సరిగదా అమితమైన దుఃఖాన్ని పొందుతాము.మనం చేసేపనులే మనకు సంతోషాన్నివ్వక పోతే దానంత మూర్ఖత్వం మరేదిలేదు. మనం బాధపడుతున్నా మననెవ్వరూ ఇష్టపడరు. ఒకసారి మనను మనం విశ్లేషించుకుంటే తెలిసి,తెలిసిమొండితనంతో దైన్యాన్ని కోరుకుంటున్నామని అర్థమవు తుంది. ఎవరైనా మనకళ్ళలో ప్రతిఫలించిన చెడుభావనల దైన్యతను గమనించి మనకు దూరంగా వుంటారు.

మన నడవడిని కేవలం ఇతరులు గమనించుటయే కాదు, మనం కూడా వారెలా ప్రవర్తిస్తున్నారో అధ్యయనం చేయడం వలన వారితో మనను పోల్చుకొని విపరీత మనోస్థితులలోనికి దిగజారిపోతాము. ఇవి తరచుగా పరిసరాల ప్రభావమని గ్రహిస్తే బాహ్యపరిస్థితులను చూసి మనం విచారించనవసరం లేదు.

ఒక్కొక్క మానసిక స్థితికి ఒక ప్రత్యేకమైన కారణం మన మనసులోనే ఉంది. మనసులోని విచారాన్ని తొలగించుకోవాలంటే దాని స్వభావాన్ని అర్థంచేసుకొని హానికరమనిపిస్తే వెంటనే సరిదిద్దుకోవాలి. ముఖ్యంగా ఉదాసీనత మనసంకల్పశక్తిని చచ్చుబడేలాచేసి జీవితంలో పురోగతి లేకుండా చేస్తుంది.

ఒకసాధారణ మానవునికి,దేశాధ్యక్షుడికి మధ్య పనిచేసే సామర్థ్యంలో తేడావున్నట్లే ఈ విశ్వాన్ని నడిపించే భగవంతునితో పోలిస్తే ఎంతగొప్పతేడా ఉంటుందో తెలుసా! ఈ విపరీతమైన మనోస్థితిలో సృజనాత్మకంగా ఆలోచించుటయే ఉత్తమం. మనసు ఖాళీగావున్నా విచారగ్రస్తమైనా చెడు మనపైన ప్రభావం చూపుతుంది. ప్రతి మానవాత్మ శక్తివంతం

కావాలంటే సృజనాత్మకమైన ఆలోచనా విధానం అలవరచుకోవాలి. మన ఆలోచనావిధానం అలావున్న పుడు పరమాత్మ అనుసంధానం(యోగం)లో ఉంటాము దీనితో సమస్యలన్నింటికి సమాధానం లభిస్తుంది. మనకన్నీ వ్యతిరేకంగా జరిగి ప్రపంచ మంతా దగ్ధమై బూడిదయైనా విచారపడే హక్కు మనకు లేదనే విషయం మనం గుర్తుంచుకోవాలి. అపుడే మన మనస్సు ఓడిపోకవిజేతయవుంది.

ఈ విపరీతధోరణలను జయించాలంటే ఎన్నడూ విచారగ్రస్తుడను కాననే ధృఢసంకల్పం చేసుకోవాలి. తిరిగి అలాంటి స్థితి ఏర్పడితే కారణాన్ని విశ్లేషించి నిర్మాణాత్మకంగా ఏదైనాచేయాలి కాని ఉదాసీనత యనేది చాలా దుస్థితి. విచారమనే మత్తులోపడి మనను మనమే పరాజితులను చేసుకోరాదు. ఇవి ప్రగతి చక్రాలను నిరోధించి ముందుకు సాగనీయవు.

మనం భగవంతుని విశ్వశక్తికి వారసులం, ఆయన పిల్లలమని గుర్తుంచుకుంటే దేనినైనా జయించేశక్తి మనలో వస్తుంది. ఈ విపరీత ధోరణులతో పరస్పరం అవగాహన, అనుభూతులు మొద్దుబారి స్వర్గానికి నిలయం కావలసిన సంసార జీవితం, సమాజం నరకతుల్యమౌతాయి. ఎడమ చెంపమీద కొడితే కుడిచెంపను చూపమని గాంధీజీ అహింసామార్గాన నడిచిచూపారు. తిరిగి కొట్టడం సులువేకాని మనను బాధించిన వారిని శాంతింపచేసే ప్రయత్నమే అత్యున్నత మార్గం.

మన మనసును ఒక ఉద్యానవనంగా భావించి, దివ్యమైన ఆలోచనల పరిమళంతో అందంగా ఉంచుకోవాలంటే, ద్వేషపూరితమైన మనోస్థితులతో మురికి కొలనులా చేయకండి. నిర్ధయతో వున్నవారికి ప్రేమను, కలతపడేవారికి శాంతిని, దుఃఖంతో క్రుంగి పోయేవారికి ఆత్మానందాన్ని ఇచ్చి చెడుమార్గం పట్టినవారికి మంచి దృష్టాంతంగా నిలబడండి. మనసును సృజనాత్మకమైన పనిలో పెట్టినపుడే విపరీత మనోస్థితులను నశింపజేసి నిర్మాణాత్మక కార్యంలో నిమగ్నం కాగలరు.

మనం మనసులోని విపరీత ధోరణులపైన విజయం పొందాలంటే అనునిత్యమూ ఆనందాలకు భండాగారమైన మన తండ్రి పరమాత్మతో అను సంధానం అత్యవసరమే అదే సహజ రాజయోగం.

**బి.కె. సరోజ**
ప్రధాన సంపాదకురాలు

# శతక రత్నావళి

**గంగిగోవుపాలు గంటెడైనను చాలు**
**కడివెడైననేమి ఖరము పాలు?**
**భక్తిగల్గు కూడు పట్టెడైనను చాలు**
**విశ్వదాభిరామ వినురవేమ !**

**భావము :** *ఆవుపాలు చిన్న గరిటెడైనను చాలు. కాని గాడిదపాలు కడివడైనా ఎందుకు? అలాగే ప్రేమతో పెట్టిన తిండి ఒకసారి చేతిలో పట్టినంతైనా చాలు. తిడుతూ పెట్టే తిండి కుండెడైనా కడుపుకు చేటే.*

ఓం శాంతి



# సంకల్పాల నిగ్రహం

● రాజయోగిని ప్రకాశమణి దాదీజీ

సంకల్పశక్తిని జమచేసుకునేందుకు వీలైనంత వరకు మనసా, వాచా, మౌనంగా ఉండాలి. విస్తారంనుండిసారంలోకి వచ్చే సాధనచేయాలి. సంకల్ప రహితులుగాఅయ్యేముందు నిర్వికల్పంగాకావాలి. వ్యర్థసంకల్పాలు మనసులోవచ్చినా, వాటిని శాంత శక్తిని ధారణచేసి శ్రేష్ఠమైన సంకల్పాలుగా మలిచినపుడే కర్మలలో విజయం లభిస్తుంది.

సంకల్పాలలో నిగ్రహం, క్రమ శిక్షణ ఉండాలి. జీవితంలో మనం ఏంచేసినాకానీ ప్రగతిపథాన వెళ్ళాలంటే నేర్చుకోవాలి. జీవితం చాలానేర్పుతుంది, కాని అందులో కూడా ఎక్కువగా ఆలోచించడం అలవాటైపోతుంది.ఏపని గురించి గాని మనసులో మాటి మాటికి సంకల్పాలు వస్తున్నచో ఇదికూడా నా పాత సంస్కారమేనని దీనిపై శ్రద్ధపెట్టాలి.

ఏదైనా విషయం వలన సంకల్పాలు నడుస్తుంటే మనసా సేవ చేయలేరు. ఎంతగా ఎన్ని వ్యవహారాలు పనులున్నప్పటికీ ఆంతరికంగా మనం ఫ్రీగాఉండాలి. మనసులోని సంకల్పాలను తగ్గించుకొని వాటికోసం కొన్ని నియమ నిగ్రహాలు ఏర్పరచుకోవడంవలనసంకల్పాలు తగ్గుతూ వస్తాయి.అవసరమైనవేఆలోచిస్తూ ఉంటే మనసు ప్రశాంతంగా వుంటుంది.

**మార్గదర్శిమనజానకీదాదీ**

దాదీజానకి భగవంతుడు
ఇచ్చిన వరం మనకి
విశ్వసేవలో విసుగులేని వీరవనిత దాదీ
మధురభాషిణి మందహాసిని దాదీ
స్థిరమైన బుద్ధి కలిగిన ధీశాలి దాదీ
శాంతిపురస్కార గ్రహీత మన దాదీ
మురళిని మథించి జ్ఞానరత్నాలను
సాధించిన జ్ఞానగని దాదీ
మైకౌన్ మేరాకౌన్ అనే మంత్రాన్ని
చెప్పిన మన తల్లి దాదీ
ధరణిలో వెలసిన దేవత దాదీ
మార్గదర్శిమనజానకీదాదీ

- బి.కె. జయలక్ష్మి, విజయనగరం.

వర్తమాన సమయంలో సమయంమరియు సంఘటనల వేగం చాలా ఎక్కువగా ఉంది. విషయాలు, పరీక్షలు, పరిస్థితులు చాలా వస్తుంటాయి. వీటన్నిటి మధ్య మనఆలోచనల వేగం మన కంట్రోల్‌లో ఉంటే నిశ్చింతగా ఉండగలం. ఒకవేళ ఏవిషయం గురించయినా మనలో వ్యర్థ సంకల్పాలు వస్తుంటే బాబా మన బాధ్యత తీసుకోరు.

సంకల్పాలపై ఎంత నిగ్రహం ఉంటే అంతగా మనం శ్రేష్ఠ సంకల్పాలే చేయాలన్న నియమం ఏర్పరచుకుంటాము. కావున లక్ష్యాన్ననుసరించే ప్రతి ఒక్క విషయానికి జవాబులభిస్తుంది. ఆత్మిక స్వరూపస్థితిలో ఉన్నచో సంకల్పాలపై నిగ్రహం ఉంటుంది.

సున్నిత స్వభావం ఉన్నవారి సంకల్పాలు చాలా వేగంగా ఉంటే స్థిరమైన మనసు గలవారిలో గంభీరత ఉంటుంది. వీరికి నేనిది ఎందుకు ఆలోచించాలి ఈ విషయంపై ఎక్కువ ఆలోచించే అవసరమే లేదనిపిస్తుంది. ఆత్మ విశ్వాసమనే సంకల్పం బ్రేకు వేయడంలో సహాయపడుతుంది. మీముందుకు ఏ దృశ్యం వచ్చినా కానీ అందులో కళ్యాణం ఇమిడి ఉంది. బాబా మనకు తోడున్నాడు అని వుంటే వ్యర్థసంకల్పాలు రావు.

ధైర్యం లోపించిన వారిలో చాలా ఆలోచనలు వస్తాయి.

ఒకటి రెండు నిముషాల్లోనే ఏమి జరుగుతుందోనని ఆలోచించడం ప్రారంభిస్తారు. వేగంగా సంకల్పాలు నడుస్తుంటాయి. అందువలన సంకల్పాలను నిగ్రహించుకునేందుకు గంభీరత, విశ్వాసం, ధైర్యం అనేగుణాలు అవసరం. కార్యం చేయించేవాడు బాబానే అన్న నిశ్చయం ఉన్నపుడు ఎక్కువ ఆలోచించే అవసరం ఉండదు.

ఆలోచించడంతోబాటు చాలా మందిలో విమర్శించే అలవాటు ఉంటుంది. ఇతరుల మాటలు వింటూ వీళ్ళేమి మాట్లాడుతున్నారంటారు. కావున ఆలోచనలు, మాటలు శుభంగా, మరియు స్వచ్ఛంగా ఉండాలి. అపుడు ఎలాంటి పరిస్థితిలోనూ మనను శాంతపరచుకోవడం తేలికవుతుంది.

ఆలోచించేవిధానాన్ని శ్రద్ధతో సరిదిద్దుకోవాలి. బాబాపై, భవిష్యత్తుపై స్థిరమైన నిశ్చయం ఉండాలి. అపుడు స్థితి నిశ్చింతగా ఉండగలదు. ఏక్షణంలో ఎక్కడున్నామో ఆలోచనా స్థిరత్వం అచటనే ఉండాలి. అందులో ఎపుడూ ఒత్తిడితో ఏ వ్యర్థమైన ఆలోచన రావలదు. ఇదే సంకల్పాలను నిగ్రహించుకోవడం.■



## దివ్యజన్మధారి

అపర భగీరధుడు మన బ్రహ్మో
భగవంతుడు అవతరించిన భాగ్యశాలి
జ్ఞాన రత్నాలతో మనల్ని లాలించి
మనందరి పాలించే అలౌకిక అమ్మ
ఇప్పుడు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోకపోతే
మళ్ళీ మళ్ళీ రాదు మనకు ఇటువంటి ఉత్తమ జన్మ
అపకారం అంటే ఏమిటో తెలియని ఉపకారి
ఆయన సదా ఉంటారు నిరహంకారి
నిత్యసత్యాలు భోదించే కమలపుష్పధారి
విశ్వ స్థాపనా కార్యంలో విసుగుచెందని మహాపుణ్యకారి
పరిస్థితులనే పరుగులు పెట్టించిన పాత్రధారి
అవనికే అందం తెచ్చిన దివ్యజన్మధారి
అతని అనుభవానికి అవధులేవి?
ఈ ధరణిపై ఆయన నిర్వర్తించిన విధులేవి?
కల్యాణకారి సంగమయుగానికొక్కడు
కోయిల కూతలో ఎంత మాధుర్యం ఉందో నాకు తెలియదుగాని
పితాశ్రీ బ్రహ్మాబాబా మాటలలో ఉండే
దివ్యత్వం మాత్రం వర్ణనాతీతం
ఆయన పాలకులకే పాలకుడు ఆధ్యాత్మిక భూపాలుడు
మనందరి హృదయాలు గెలుచుకున్న నవయుగ నందగోపాలుడు
ఆయనకు ఇవియే నా దివ్య నమఃసుమాంజలులు

- బి.కె. శ్రీను, రావికమతం, విశాఖ.



సహయోగశక్తిద్వారా అందరిని సహయోగులుగా తయారుచేసే
బాబా సమానంగా పరోపకారి భవ !



సంజయుని కలం నుండి

# ఇంద్రియ విజేత



పిల్లలైన మీరు మూడు సర్టిఫికెట్స్ తీసుకోవాలి అని బాబా అంటారు. అందులో మొదటి సర్టిఫికెట్ 'అందరూ మనతో సంతృప్తిగా వుండాలి'. ఈ సర్టిఫికెట్ లేకపోతే పూర్తిగా పాసై నట్లుకాదు.ఫెయిల్ అయినట్లే. కాని దానికంటే ఎక్కువ అందరి మనసుల నుండి ఆశీర్వాదాలు రావాలి.

సంతృప్తి అంటే ఎలాంటి స్వభావసంస్కారాల విభేదం లేదు. పరస్పరం ఎలాంటి మనస్పర్థలు అసంతృప్తి లేకుండా వారి మన స్ఫూర్తిగా మనపట్ల ఆశీర్వాదాలు వెలువడేలా వారు మనతో ప్రసన్నంగా సంతోషంగా వుండాలి. వ్యక్తిత్వం అంటే ఇలా వుండాలని అనిపించాలి. ఎవరైతే బాబాతో సమయాన్ని గడిపారో వారే బాబాతో ఉన్నట్లు. ఆ అనుభవం అవిస్మరణీయమైనది. అలాంటి అనుభవం ప్రపంచంలో మరెక్కడా జరగదు.

బ్రహ్మా మమ్మా అంతటి గొప్పవ్యక్తులతో ఉండే అవకాశం దొరకడం ఎంత అదృష్టం. వారి వ్యవహారం మానసికస్థితి మాటతీరు పనిచేసేవిధానం అందరినీ ముందుంచి నడిపించే పద్ధతి అన్నీ అతీతమైనవే ఇవి ప్రపంచంలో ఎక్కడా కనిపించవు. ఆ అనుభవాన్నిఎవరూ మరిచి పోలేరు. బ్రహ్మాబాబా జీవితమే ఒక అమూల్యమైన నిధి దానిని ఎవరితో పోల్చలేము. ఎవరైతే బాబాతో వున్నారో వారికెన్నో లోతైన అనుభవాలు, వారు బాబాకోసం ఏమిచేయడానికైనా సిద్ధమయ్యే వారు.

మనం పరమాత్మపిల్లలం ఆయన సుఖ శాంతులకు దాత. మన సంపర్కంలో ఎవరు వచ్చినా మీరు మమ్మల్ని విసిగించి బాధపెట్టారని అనుకోకూడదు. ఎవరైనా మీ సాంగత్యంతో పులకించిపోవాలి. ఇలాంటి వ్యక్తిత్వ మున్నవారు ప్రపంచంలో ఎంత వెతికినా ఎక్కడా దొరకరు అని అనిపించాలి. అన్నింటికంటే ముందు మన వ్యవహారం, కర్మలు అందరికీ శాంతినిచ్చే విధంగా వుంటే వారు మనస్ఫూర్తిగా ఆశీర్వాదాలిస్తారు.

**చెప్పుకోండి చూద్దాం !**

**నిన్నఏమిటో.. నేడు ఏమిటో... రేపు ఏమిటో ... చెప్పే చక్కని బొమ్మను! మాసమునకు ఒకసారి మారిపోయే బొమ్మను మరి నేనెవరిని?**

సమాధానం ఇదే సంచికలో...

ఎవరు మనల్ని మహిమ చేసినా చేయకపోయి నాకాని పరమాత్మను మహిమ చేస్తూ ఆయన స్వభావం, దివ్యగుణాలు మనలో కనిపించాలి. మనలో మంచి గుణాలుంటే మనల్ని దేవతలంటారు. అప్పుడు మనల్ని దేవీదేవతల్లా తయారుచేసే పరమాత్మవైపు సహజంగానే అందరూ ఆకర్షింపబడతారు. ఈశ్వరీయ పరివారం అందరి కంటే భిన్నమైంది. వారి స్వభావం, కర్మలు, సద్గుణాలు అందరికంటే భిన్నమైనవి మరియు శ్రేష్టమైనవి అనిపించినప్పుడే పరమాత్మ ప్రత్యక్షత జరుగుతుంది.

మనం తనువు, మనసు, ధనం అన్నింటిని పరమాత్మకు అర్పించాలి. నేను ఎలావున్నా నీ వాడిని నీచేతిలోనే మేమున్నాము. మీరుఎలాచెబితే అలానే నడుచు కుంటాము. నీ మాట ప్రకారమే మేము వుంటాము. మీరు మీ మాట ప్రకారం పాపాల్ని నశింప చేసి అన్నింటినుండి విముక్తిచేసి వెంటతీసుకెళ్తాననే మాట పూర్తి చేస్తారు. ఇదికూడా ఒకవిధంగా అగ్రిమెంట్ చేసుకున్నట్లే. సమర్ప ణత యొక్క గుహ్యతను లోతును కూడా అర్థం చేసుకోవాలి.

ప్రతి ఇంద్రియం సమర్పితమై నట్లేనా? మనకు ఇది తినాలి, అది తినాలనే కోరికలున్నాయా? యజమాని ఏది తినిపిస్తే ఆయన

ఇష్టం. మనం చూసేదృష్టి, భావన ఎలావుంది? మనం ఈ నేత్రాన్ని పరమాత్మకు సమర్పించామా? పరమాత్మ ఏమి కోరుకుంటు న్నారు? ప్రేమ, స్నేహం సద్భావన, కల్యాణకారిదృష్టి ఆత్మికదృష్టితో చూస్తున్నామా? మన దృష్టి సామాన్య మానవుల్లా కాకుండా అలౌకికంగా వుండాలి. బాబా చెడును చూడవద్దు వినవద్దు అంటారు. మననోటివెంట రత్నాలే వెలువడుతున్నాయా? కమల నేత్రాలు, కమల ముఖారవిందం, కమల హస్తాలు అని అంటారు. మనుషుల మనసులో శాంతి, మానవత్వం, నైతికత అనేవన్నీ మాయమైపోయాయి. అలాంటి వారిపై జ్ఞానాన్ని వర్షింపచేసి సంపన్నంగా చేయాలి. ఇంద్రియ విజేత అంటే ఇంద్రియాల భ్రాంతి అనేది వుండకూడదు. అందుకే ఇంద్రియాలను జయించే పురు షార్థం చేయాలి.

సమర్పణఅంటే మనసు కూడా మనదికాదు. అపుడు మన ఇష్ట ప్రకారం ఆలోచించకూడదు. మనసును సమర్పిస్తేనే అది స్థిర మవుతుంది. అప్పుడే ఎలాంటి సంకల్పాలు, వికల్పాలు రాకుండా శాంతిగా వుంటుంది. మనసు ఒక్కడిపై సంలగ్నం చేస్తే స్థిరంగా శాంతంగా వుంటుందని గీతలో కూడా వర్ణించబడింది. సమర్పణ కావడమంటే దాని అర్థం చాలా గుహ్యమైంది. ఒకవేళ మనం

## 2022 స్వాగతం

స్వాగతం సుస్వాగతం 2022 నూతన సంవత్సరం
2022 లో వున్నది నెంబరు రెండు
రెండంటె రెండుకాదు రెండంటె ఆత్మ-శరీరం
2022 లోవున్నది జీరో శూన్యం ఆత్మలేని శరీరం శూన్యం
2022లో వున్నది నెంబరు రెండు రెండంటె రెండుకాదు ఆత్మ పరమాత్మ
నిన్నునీవుఆత్మగా భావించు పరమాత్మను స్మరించు
2022 లో వున్నది మరో నెంబరు రెండు
శ్రీలక్ష్మీ శ్రీనారాయణులు ఇద్దరు డబల్ కిరీటదారులు
స్వాగతం సుస్వాగతం 2022 నూతన సంవత్సరం

\- బి.కె. భాగ్యలక్ష్మి, పరకాల,వరంగల్.

సమర్పణ అయినపుడు బాబా ఎక్కడ కూర్చోమంటే, ఎలా వుండ మంటేఅలానేవుండాలి.మనసులో కూడా బాబా శ్రీమతానికి విరుద్ధ మైన సంకల్పాలు రాకూడదు. మరి ఆయనకు అర్పించిన తర్వాత ఆ ప్రకారంగానే నడవాలి. బాబాకూడా నేను మీకు సేవకుడిని అంటారు. ఇదెంతపెద్ద ఎగ్రిమెంట్, మనం బాబా మేము నీవారమై పోయామంటే బాబా కూడా నేను నా సర్వశక్తుల సహితంగా మీవాడినయ్యానని అంటారు. సర్వశక్తివంతుడైన పరమాత్మను కూడా మనం ప్రేమతో పొందగలము.

గోపి అంటే అర్థమేమిటి? 'గో' అంటే ఇంద్రియాలు 'పి' అంటే సమాప్తం అని అర్థం. ఇంద్రియ భ్రాంతిని సమాప్తం చేసినవారినే గోపికలంటారు. గోపికల వస్త్రాలు పరమాత్మ దొంగిలించాడంటారు. అంటే శరీరమనే వస్త్రం అంటే దేహభ్రాంతిని సమాప్తంచేశాడు. ఇంద్రియాలకు అతీతంగా కానంత వరకూ యోగంకుదరదు. మనను మనం ఆయనకు అర్పించుకోక పోతే యోగంపైన బుద్ధి సంలగ్నమే కాదు.ఆయన మనవాడు మనం ఆయన వారమనే సమర్పణ భావం వుండాలి. ఇదే మన యోగంలో బయట వారి యోగం లోని బేధం. బయటివారు అహం బ్రహ్మాస్మి అంటే నేనే భగవంతు డంటారు ఇందులో సమర్పణ భావనేలేదు. కానిఈజ్ఞానానికి మూలాధారం సమర్పణమై పోవడం.

ఆ ఒక్క పరమాత్మయే మన పాపాల్ని దగ్ధం చేసి సంస్కారాలను పరివర్తన చేస్తూ మనను ఇంద్రియ విజేతలుగా చేస్తారు. అందుకే అన్నింటి కంటే ముందు ఈ విషయంపై శ్రద్ధవహించాలి. మనం మనఇంద్రి యాలను సంపూర్ణసమర్పితంచేసి సర్వగుణ సంపన్నులుగా అయి ముక్తి జీవన్ముక్తిని పొందాలి.■



# బాబా సమానస్థితి

సంపూర్ణత, సమాప్తి,సంపన్నత బాబా సమానం కావడం వీటన్నింటికి పరస్పర సంబంధం వుంది. ఈ జ్ఞానం పరమాత్మ ఇప్పడే ఇచ్చారు. మానవాత్మలైన మనం సంపూర్ణమైతేనే ఈ ప్రపంచం సమాప్తమై సంపన్నమవుతుంది. అన్ని విషయాలలో సంపన్నస్థితియే బాబా సమానమైనస్థితి.

బాబాగుణాలు, శక్తులు, విశేషతలన్నింటికి సాగరుడు. సాగరం ఎప్పడూ నిండుగా వుంటుంది. అందులో హెచ్చుతగ్గులు వుండవు. సంపూర్ణమైతేనే ఇంటికి తిరిగి వెళ్ళగలం బాబా మన సంపూర్ణతనే సమయాన్ని దగ్గరకు తీసుకురావాలని అంటారు. సంపూర్ణతను చేరుకోవడం మనపని, బాబా వినాశనంసమయమనుసారంగా అవుతుంది ఎవరికోసం ఆగదని చెప్పారు. పరంధామానికి ఆత్మలు సంపూర్ణమైతేనే వెళ్తాయి.అందరూ తప్పకుండా సంపూర్ణమవ్వాల్సిందే. తమపురుషార్థంతో సంపూర్ణమవడం, వినాశన సమయంలో సంపూర్ణమవడంలో తేడా ఏమిటనే ప్రశ్నవస్తుంది? తమ పురుషార్థంతో వినాశనంకంటే ముందే సంపూర్ణమవ్వాలి.

తమ పురుషార్థంతో సంపూర్ణ పావనమయ్యేవారు సంపూర్ణ పావన ప్రపంచసుఖాన్ని పొందగలుగుతారు అంటే సత్యయుగంలో వస్తారు. వారు అంతిమంలో ధర్మరాజు శిక్షలనుండి రక్షింపబడతారు. ఒకవేళ మరి సమయమే మిమ్మల్నిసంపూర్ణంగా చేస్తే అంతిమంలో ధర్మరాజు శిక్షలు తప్పవు. శిక్షలు అనుభవించి పావనమైతే వారు సత్యయుగ సుఖాన్ని పొందలేరు.

ఈ ప్రపంచంలో ప్రతిఒక్కరు తమపురుషార్థం, కర్మల ఆధారంగానే ప్రాప్తిలభిస్తుంది. సంగమయుగంలో ఎంత ఎక్కువ సమయం సంపూర్ణతను అనుభవం చేసుకుంటే అంతే సమయం సత్యయుగీ సతోప్రధాన ప్రకృతి యొక్క ఆనందాన్ని సుఖాన్ని పొందగలుగుతారు.

బాబా సమానంగా కావడం మనందరి లక్ష్యం. బాబా సదా సంపూర్ణం, సదాపావనం, సదా విముక్తులు. బాబా సమానంగా ఎవరు ఎంతగా అవుతారు, ఎవరు తయారవుతారన్నది ఆలోచించవలసిన విషయం. పరంధామంలో ఆత్మ తన నిజ ఆత్మిక స్వరూపంలో సంపన్నంగా సంపూర్ణంగా వుంటుంది. కాని

## జ్ఞానపదులు

నుదిటి రాతంటూ చేతిగీతంటూ -
కూర్చుంటే తిరిగిరాదు నిమిషం .
ఎదుటివారిదే తప్పంటూ -
ఎందుకంటావ్వు ప్రతివిషయం .
అనుమానం అరనిమిషంలో -
అనవసరంగా పుడుతుంది .
అల్లుకునివుంచావా మదిలోనే -
ఆటంబాంబులా పేలుతుంది .



- బి.కె. ప్రేమ్
మోండామార్కెట్, సికింద్రాబాద్.

అక్కడ ఎలాంటి అనుభూతి వుండదు. అనుభూతియనేది దేహంలో వున్నప్పుడే అవుతుంది. ప్రతిఆత్మ ప్రధమంగా పాత్రనభినయించడానికి వచ్చినప్పుడు సంతృప్తిగాప్రసన్నంగానేవుంటుంది. కాని ఆ సమయం. అందరిది వేర్వేరుగావుంటుంది. పరంధామం నుండి వచ్చినప్పుడు ఏ స్థితి వుంటుందో ఆత్మలకు తిరిగి వెళ్ళేటప్పుడు కూడా అదే స్థితి వుండాలి. ప్రతి ఆత్మకు పరమాత్మనుండి తప్పకుండా ముక్తి జీవన్ముక్తి వారసత్వం లభిస్తుంది.

ప్రతీఆత్మఅంతిమసమయంలో సంపూర్ణమవ్వాల్సిందే. అది తమ పురుషార్థంతోనైనా కావచ్చు లేదా శిక్షలు అనుభవించైనా కావచ్చు. సంగమయుగంలో ఆత్మ ఎంతగా జీవన్ముక్తస్థితిని అనుభవం చేసుకుంటుందో అంతే ఈ సృష్టిలో జీన్ముక్తస్థితిని అనుభవం చేసుకుంటుంది.

ఇప్పుడు పురుషార్థం ఎలా చేయాలి. ఏం చేయాలని ప్రశ్న వస్తుంది?ఈ విశ్వనాటకమే పురుషార్థం, ప్రాప్తులఆట. అందుకే ప్రాప్తి కోసం ప్రతీఆత్మ పురుషార్థం చేయాల్సిందే. మనముందు పురుషార్థానికి ఉదాహరణ బ్రహ్మాబాబా. సంపూర్ణ స్థితికి ఉదాహరణ శివబాబా. శివబాబా సమానంగా సంపూర్ణమవ్వాలంటే బ్రహ్మాబాబా సమానంగా పురుషార్థంచేయడం అత్యంతఅవసరం.

బ్రహ్మాబాబా తనలో శివబాబా ప్రవేశించగానే అంటే ఆయన పరిచయాన్ని తెలుసుకోగానే సంపూర్ణ సంపన్న సంతృప్త ప్రసన్న స్థితిని ధారణచేశారు. ఈస్థితి బాబా జీవితంలో ఆదినుండే కనిపిస్తుంది. ఆయన తర్వాత మిగతా వారు నెంబర్‌వారిగా స్థితిని తయారు చేసుకున్నారు. అంటే ఈ విశ్వనాటక నియమానుసారంగా ఏదోఒకతేడా తప్పకుండా వుంటుంది. కేవలం బ్రహ్మాబాబానే సంపూర్ణస్థితిని చేరుకుని అందరి కంటే ముందే ఫరిస్తా అయ్యారు. అందుకే శివబాబా బ్రహ్మాబాబాను ఫాలోచేయమని చెబుతారు.

వీటన్నిటిసారం కోరిక అంటే తెలియని స్థితిలో వున్నవారే ఇతరుల కోర్కెలను పూర్తిచేయగలుగుతారు. మీలోనే కోరికలు వుంటే ఇతరులవి పూర్తిచేయలేరు. ఎలాంటి కోరికలు లేని స్థితిని కర్మాతీతస్థితి,ఫరిస్తాస్థితి అంటారు

ప్రతికర్మచేయడానికి ముందు నేను చేస్తున్నకర్మ, సంకల్పం బ్రహ్మాబాబా సమానంగా వున్నాయా అని ఆలోచించాలి. ఒకవేళ బ్రహ్మాబాబా అడుగులో అడుగు వేస్తూ నడిస్తే ఒకటి పరుషార్థం సహజంగా అనుభవమై సంపూర్ణత అనేగమ్యం సమీపంగా కనిపిస్తుంది.

బాబా సంపూర్ణమై తన కార్యాన్ని సంపన్నంచేసి చూపించారు. ఎవరినీ చూడలేదు. అలానే మనలో కూడా సంపన్నంగా కావాలనే లక్ష్యంవుండాలి. మనకు బాబానుండిలభించిన సంపదలు స్వయానికి, విశ్వసేవలో ఎంత వరకూ సఫలం చేశానని చెక్ చేసుకోవాలి. ఎంత సఫలం చేసి ఎంత వ్యర్థంగా పోగొట్టుకున్నామని దినచర్య వ్రాసుకోవాలి. ప్రపంచంలో అందరూ వెళ్ళిపోవలసిందే కాని మనం సంపూర్ణమై సంపన్నమై తిరిగి ఇంటికివెళ్ళాలి.■

## మా మనవిచెప్పవా!



బ్రహ్మాబాబా మామనవి చెప్పవా  శివబాబాతో
ఈ వికారీ ప్రపంచంములో పిల్లలమైన మేము
మసలు కోవడమెంత అసాధ్యమని
పాపకర్మలేమో భారమాయె పుణ్యఫలమేమో సరిపోదాయే
ఈ మాయతోటి ఓడిపోలేక గెలువలేక
నిస్సహాయులమై వున్నామని మామనవిచెప్పవా!
బ్రహ్మాబాబా అమ్మవైన నీవైనా చెప్పవా! శివబాబాతో
అమృతవేళ మీ పిల్లలమైన మాకోసమని పర్యటించె వేళలో
తమపై ఏకాగ్రతను నిలపమని,
యోగం సేవలను పెంచుమని అమ్మవైన నీవైనా చెప్పవా!
మా తండ్రి శివబాబాతో మామనవి చెప్పవా !

- బి.కె. మీరాబాయి, మోండామార్కెట్,సికింద్రాబాద్.



# పురుషార్థమే ప్రాలబ్ధం

నవంతుడైనా, పేదవాడైనా ప్రతివ్యక్తి ఆనందంగానే తన జీవితంగడపాలని కోరుకుంటాడు. దీనికై రాత్రిపగలు శక్తివంచన లేకుండా ప్రయత్నం చేస్తాడు.

మనం మామిడి విత్తనాన్ని తినలేము కాని ఆ విత్తనాన్ని పంట భూమిలో నాటినపుడు అవసరమైన ఎరువు, నీరుపోసి దానిని పోషించినచో ఒక రోజు అది వృక్షమై దానినుండి మధురమైన రుచికరమైన మామిడిపండ్లు లభిస్తాయి. వాటి ఆనందాన్ని అనుభవించే సమయంలో మనం ఈరోజువరకు చేసిన శ్రమను మరచిపోయి రుచియనే ప్రాప్తిని పొందుతాము.

సుఖమనేది ప్రాప్తిలోనే ఉందనిపిస్తుంది. ఎందుకంటే ప్రయత్నం చేసేసమయంలో మనకు ఆ సుఖానుభూతి కాలేదు. అందువలన చాలామంది ప్రాప్తిని పురుషార్థంకన్నా గొప్పదిగా భావిస్తారు.

కాని కొంచెం ఆలోచిస్తే పురుషార్థం చేయకుండా ప్రాప్తిని పొందగలమా! ఒక విద్యార్థి సంవత్సరమంతా చదవకుండా పరీక్షకు తయారు కాకుండా తను కోరుకున్న ఫలితాన్ని పొందగలడా? భవిష్యత్తుకోసం మనం కేవలం ఉన్నతోన్నతమైన కలలుకంటూ వర్తమానంలో ఆ దిశగా అడుగు వేయకపోతే కలలు సాకారమవుతాయా? ఏ వ్యక్తియైనా తన జీవితంలో దానపుణ్యాలు చేయనిచో అతని మరుజన్మ సంపన్న పరివారంలో లభిస్తుందా? అందువలన కొందరు ప్రాప్తికన్నా పురుషార్థం గొప్పదని భావిస్తారు. ఎందుకంటే ప్రాప్తియనే గమ్యం వరకూ చేరుకునే మార్గమే పురుషార్థం.

**కొంచెం ఆలోచించు....**
**జీవితంలో అన్నిటికంటే విలువైనది సంకల్పం. ఈ సంకల్పశక్తిని నష్టపరుచుకోవడమనగా నీ శ్రేష్ఠమైన భాగ్యాన్ని నష్టపరుచుకోవడమేనని గుర్తుంచుకో. సంకల్పంను సమర్థవంతముగా చేసుకొంటే జీవితం సంతోషమయమై,సఫలత నీవెన్నంటే వుంటుందని గుర్తుందా?...**

పై రెండింటికన్నా భిన్నమైన ఒక మూడవ మాన్యత కూడా ఉంది. ఇది సత్యానికి అతిసమీపంగా కన్పిస్తుంది. మన పురుషార్థమే మన ప్రాప్తి అవుతుందనేది ఎలా? మనం ఒక వృద్ధుడైన రైతుకథ విన్నాంగదా! అతడు మామిడి టెంకనాటి రోజూ దానికి ఎరువు నీరు పెట్టి పోషించేవాడు. ఒకసారి ఎవరో ఒకవ్యక్తి ఆవృద్ధుడైన రైతును ఈ మామిడిచెట్టు పెద్దదై మామిడికాయలు వచ్చేముందే నీవు ఈ ప్రపంచం నుండి వెళ్ళిపోతావు.మరి ఇంతశ్రమ ఎందుకు చేస్తున్నావని అడుగగా అపుడా ఆ రైతు సోదరా! నేను తినకపోయినా నా మనమలు, మనమరాళ్ళు తింటారుగదా!అన్నాడు. చూశారా మరి తనకా ప్రాప్తి లభించినట్లే ఆరైతు తనప్రయత్నం చేయడంలో అంతసంతోషాన్ని పొందుతున్నాడు.

ఒకసారి ఒక ఒలెంపిక్ ఛాంపియన్ బాక్సర్‌ను మీ పోటీదారు సాధన చేస్తున్నపుడు మీరేం చేస్తుంటారని అడుగగా అతను నేను సాధన చేస్తానన్నాడు. తిరిగి ఆయనను మీపోటీదారు విశ్రాంతి తీసుకుంటున్నపుడు మీరేం చేస్తుంటారంటే సాధన చేస్తానన్నాడు. ఆటగెలిచిన తర్వాత మీరేం



దేహాభిమానమును వదిలి శ్రేష్ఠభాగ్యమును తయారుచేసుకునే
సర్వసిద్ధిస్వరూప భవ !



చేస్తుంటారంటే అపుడు కూడా సాధనయేచేస్తానన్నాడు విజయం పొందిన తర్వాతకూడా గెలిచి నందుకు సంబరం జరుపు కోవడంకన్నా కూడా ఎక్కువ సంతోషం,సంతృప్తి ఆ ఛాంపి యన్‌కు తన సాధనతోనే లభిస్తూ ఉంది.తన ప్రయత్నంలోనే తన ప్రాప్తి ఆనందం ఉందనుకున్నాడు.

భవిష్యప్రాప్తి అనేది వర్తమాన ప్రయత్నం యొక్క నీడమాత్రమే. అసలైన సుఖం, అసలైన ఆనందం కేవలంవర్తమా నంలోని కర్మలోనే ఉంది. అందువలన రేపనేది ఎప్పటికీ రాదంటారు. నేటిపురుషార్థం మనను అనుభవాల అథారిటీగా చేస్తుంది.దీన్ని భవిష్యత్తు పనిలో ఉపయోగించి మన జీవితాన్ని సఫలం చేసుకోవచ్చు. అందు వలన పురుషార్థమంటే ఇపుడుకూడా ఆనందం భవిష్య త్తులో కూడా ఆనందమే. దీనికై మన దృష్టికోణాన్ని మన వర్తమాన పురుషార్థ జీవితంలోనే ప్రాప్తిని అనుభవంచేసుకోగలిగేలా మార్చు కోవాలి.

మన వర్తమానం మనగతం యొక్క నీడ మన భవిష్యత్తు మన వర్తమానం యొక్కనీడ. భవి ష్యత్తులో సుఖశాంతులతో పూర్తి జీవితం గడపాలంటే వర్తమానాన్ని సుఖ శాంతులతో నిండుగా చేసు కోవాలి. దీనికై ఇంట్లో పరివారంలో ఉంటూ మన వ్యాపారాలు చేసు కుంటూ మన ఆధ్మాత్మిక అంశాన్ని కూడా వికసింప జేసుకోవాలి. ఎందుకంటే ఆధ్యాత్మికతయే జీవి తములో స్థిరమైన సుఖశాంతులు తీసుకొని రాగలదు.

ఈ సృష్టిరంగస్థలం పైన ఆత్మ మరియు ప్రకృతుల అందమైన ఆట జరుగుచున్నది. ఆటలో గెలుపు ఓటములుంటాయి కానీ ఒక ఆధ్యాత్మికపురుషార్థి సుఖ దుఃఖాలలో,నిందాస్తుతులలో అన్ని పరిస్థితులలో సంతృప్తిగా ఉండ గలడు.

వాస్తవిక ఆత్మిక స్వరూపంలో ఆత్మ స్థిరంగాఉన్నపుడు తన నిజమైన ఏడుగుణాలు జ్ఞానం, పవిత్రత, శాంతి, ప్రేమ, దయ, ఆనందం,శక్తులను నిరం తరం అనుభవం చేసుకోగ లదు. ఆత్మికస్వరూపంలో స్థిరంగా ఉండే ఏ సుఖ శాంతి ప్రేమలను మనం బయట వెదుకుతున్నామో నిజానికి అది మన నిజమైన సంపదని మనకే అనుభవ మవుతుంది.

మన తండ్రి పరమాత్మ నిరాకార జ్యోతిబిందు శివుని పరంధామంలో గుర్తుచేసి నచో మనలో ఈశ్వరీయ గుణాలు శక్తులు రావడం ప్రారంభించి మన జీవితం సుఖమయమై ఆనందా లను అనుభవం చేసుకుం టాము. నిరంతరం పరమాత్మ స్మృతి మనను నిర్భయంగా నిశ్చింతగా చేస్తుంది. ఈ ఆధ్మాత్మిక పురుషార్థంవలన వర్తమానంతో పాటు భవిష్యత్తు అనేకజన్మలకు శ్రేష్ఠమైనప్రాప్తి తయారవుతుంది.

ఒక విత్తనంలో ఫలం ఇమిడి ఉన్నట్లే పురుషార్థమనే బీజంలోనే ప్రాప్తియనే ఫలితం ఇమిడిఉంది. అందువల్ల పురుషార్థమే ప్రాలబ్ధం.■



*తనలోని చెడు స్వభావాలకు ప్రభావితమైన వ్యక్తి మరోవ్యక్తితో చెడుగా వ్యవహరిస్తాడు. సహజంగానే అతడు తన ప్రవ ర్తనకు వచ్చే ప్రతిఫలాన్ని ఊహిం చుకుని భయపడతాడు. లేక ఎదుటఉన్న వ్యక్తిలోని క్రూరత్వము, జగడాల స్వభావం హాని కలిగించే స్వభావం కూడా భయపె డతాయి. ఎదుటివ్యక్తిలోని దురాలోచన ఈ వ్యక్తికి తోటివారికి హానికలిగించవచ్చు. కాని ఈ సుగుణాలు కలిగి ఉ ండి ఆధ్యాత్మికంగా శక్తివంతంగా ఉన్నట్లయితే దురాలోచనతో ఉన్నవ్యక్తిని సునాయసంగా సంభా ళించగలుగుతాడు. మనం చెయాల్సిందల్లా అణుకు వతో ఆప్యాయతతో ఆపన్న హస్తాన్ని అందిస్తూ ఉడటం. ఒకవేళ ఎవరైనా తప్పును ఒప్పుకోకపోతే మనలోని సుగుణాలతో ఎదుర్కోవాలి.*

**– రాజయోగిని ప్రకాశమణిదాదీజీ.**

అంతరంగం శీర్షిక

# ప్రబోధాత్మకం

• బి. కె. రమేశ్ , కరీంనగర్.

ప్రబోధకుడు అనగా మేలు కొలుపువాడు, ఉపదేశ కుడు,వైతాళికుడు. ఇక ప్రబోధా త్మకం అనుపదం మేలుకొలుపుగా జ్ఞానోపదేశంచేసి చక్కగా విశదీక రించబడిందని భావం !

బోధకులు ప్రబోధకుల మధ్య వ్యత్యాసం వుంది. ముందునుండే వున్న జ్ఞానసిద్ధాంతానికి భాష్య మును చక్కగా వివరిస్తూ ఉప దేశించేవారు బోధకులు. ఉదా: శంకరాచార్యులు,స్వామీదయానంద సరస్వతి, రామకృష్ణ పరమహంస మొదలైనవారు.

కొత్తగా తీసుకొచ్చిన తమ జ్ఞానసిద్ధాంత బోధన ద్వారా జనాన్ని ప్రభావితంచేసి అప్పటి వరకున్నఅజ్ఞానం,మూఢాచారాలు వదిలేలా జాగృతి కల్గించేవారు ప్రబోధకులు. ఉదా:-మహ్మద్‌ప్రవక్త, ఏసుక్రీస్తు, బుద్ధుడు, గురునానక్!

ప్రబోధకుల బోధనలు ధర్మ జ్ఞానమును వ్యాప్తిచేయు బోధ కులకు మూలహేతువు ప్రబోధ కులే కావడం ఇక్కడ గమనార్హం.

ఫలానా ధర్మగురువుల ప్రబో ధనలు వింటే ముక్తితోపాటు శాంతి దొరుకుతుందనే నమ్మ కంతో వెళ్లిన భక్తజనానికి అక్కడ నిరాశే మిగులుతుంది. వారి ప్రబోధనలు చెవులకు వీనుల విందు చేస్తాయి. బుద్ధికి ఉత్తేజం కలుగుతుంది. మనసును చల్లగా స్పర్శిస్తూ హాయి గొల్పుతుంది. వారి ధర్మజ్ఞానమనే వృక్షమునకు పూలుపూసి అవి పిందెవేసి ఊరి స్తాయి. అంతటితోనే అవి రాలిపో తాయేగానీ శాంతి అనేఫలం ఏ నాటికీ రూపుదాల్చదు. కారణం సత్యజ్ఞాన లోపంతో వృక్షమునకు సారం అందక ఫలీభూతం కాదు.

వ్యక్తి తాను నమ్మిన సిద్ధాంతమే సత్యమనుకంటూ ఇతరుల అభిప్రాయాన్ని ఖండిస్తూ తను చెప్పినదాన్ని సమర్థించేలా వారిపై ఒత్తిడి పెంచి తాను ఆధిపత్యంలోకి రావాలనుకుంటాడే గానీ అక్కడ వున్న విషయం సత్యమా, కాదా అనేది యోచించడు.

తానొక గొప్పజ్ఞానీఅనే అహం కారంతో తన స్వీయ అనుభవాలు, సృజనా భావజాలమును లోకులపై రుద్దిన ఫలితంగానే ఆధ్యాత్మిక రంగంతోపాటు మిగతా రంగా ల్లోనూ అనేకఅంతరాలు, ఆంత ర్యాలు చోటుచేసుకున్నాయి.

నకిలీవిత్తనాలుసాగుచేయడం మూర్ఖత్వమేగాక సమయం, శక్తి వృధా అవుతాయనే కనీస ఇంగితం లేకుండా ఆయా ప్రబోధ కులచే గ్రంధస్థం కాబడిన జ్ఞాన అంశాల నుండి వెన్న తీయడానికి వారిఅనుయాయులు పరిశోధన పేరిట జ్ఞానమధనం మొదలెట్టి అందులోతమస్వీయ అభిప్రాయం కొంత జోడించి ఇదిగో సత్యం, ఇదే నిజమైన శాంతి అంటూ కొత్తగా ఎవరిని నమ్మించినాకాని ప్రయోజనం శూన్యం.

పరంధామం విడిచి వెళ్లిన సోదరాత్మలు భూలోకమునందు దుఃఖ అశాంతులతో పరమాత్మకై రోదిస్తున్నందున తండ్రి పరిచయ మిచ్చి దారిచూపుటకు ధరణిపైకి వచ్చినా కూడా శాంతి పిపాసను కూడా తీర్చలేకపోయింది.

నేడు ఈ ప్రబోధకులకే ప్రబో ధం అవసరం ఏర్పడింది. ప్రకృతిని నియంత్రించగల పరమాత్మ బ్రహ్మా తనువు ఆధారం చేసుకొని తన ఈశ్వరీయ జ్ఞానయోగాలతో విశ్వ జాగృతినిచేసి మానవాత్మలో సుఖ శాంతిఆనందాలను పూరించారు. ఆధ్యాత్మిక రంగంలో చాలాకాలం ప్రబోధకులు, ధర్మగురువులు జనాన్ని శాసించారు గానీ నేడు పరమాత్ముడు బ్రహ్మాబాబా వంటి సాధారణ మానవుని ఉద్ధరించి వీరి ద్వారా సాధుసన్యాసులు జ్ఞాన ప్రబోధాత్మకం గావించి అజ్ఞాన నిద్రనుండి మేలుకొలిపారు.■



# మహాన్‌భాగ్యవాన్ బ్రహ్మాబాబా !

● బి. కె. రత్నారావు, తాడేపల్లిగూడెం, పశ్చిమగోదావరి.

**సర్వశక్తివంతుడు, జ్ఞాన సాగరుడు, పరమపిత శివబాబా శ్రేష్ఠ శిక్షణలను శ్రీమతమును, అజ్ఞాకారి ఆదిపిత బ్రహ్మా బాబా తన తపస్య, త్యాగ బలముతో ప్రప్రధమ సంపూర్ణ ధారణాస్వరూపుడై సంపూర్ణ కర్మాతీత స్థితినిపొంది, అవ్యక్త ఫరిస్తాగాఅయ్యారు. మహాన్ భాగ్యవాన్ బ్రహ్మాబాబా ఆదిదేవుడై సత్యయుగీ ప్రధమరాకుమారుడుగా విశ్వ మహా రాజుగా ప్రసిద్ధమయ్యారు. విశ్వాత్మలకు ఉదాహరణమూర్తి, స్ఫూర్తి ప్రధాతగా నిలిచారు.**

బ్రహ్మాబాబా అసాధారణ ధారణలు బ్రహ్మావత్సలకు అసమాన్య ప్రేరణలు:

**సదానిశ్చయబుద్ధి నిశ్చింత స్థితి:** కళ్యాణకారి బాబా స్వయం డ్రామా అలౌకికపరివారం సంగమయుగ మహత్వంపై శ్రేష్ఠ స్వమానముపైన సంపూర్ణ నిశ్చయబుద్ధి ఉండాలి. ప్రశ్నలకు బదులుగా బిందువు పెట్టాలి. 'నిశ్చయబుద్ధి విజయంతి' స్మృతితో 'ఒకేబలం ఒకేనమ్మకం' ఆధారంతో నెంబర్‌వన్ విజయులుగా కావాలి.

**ఏకాంత ప్రియమైన సంస్కారాల కలయిక:** ఏకాంతం ఒక్కరి అంతం లోనే ఉంటూ ఏకాంతవాసిగా అంతర్ముఖి సర్వసంబంధాల సర్వ అనుభూతులను ఒక్కరినుండి పొంది ఏకాగ్రతతో ఒక్క బాబాతప్ప ఇంకెవరూలేరనే భావనతో ఒక్కరి ప్రేమలో నిమగ్నమవ్వాలి.

**ఆత్మికదృష్టి,భావన:**చిత్రం(దేహం) లోపల ఉన్న చైతన్యఆత్మను చిత్రం యొక్క చరిత్రను చూడాలి. ప్రతి ఒక్కరిలోదేహంనుచూస్తూ కూడా చూడకూడదు. మస్తకమణిని చూసేఅలవాటుతో దేహభావము, పాత సంస్కారాలను సమాప్తం చేసుకోవాలి. పవిత్రదృష్టితో సృష్టిని శ్రేష్ఠభావనతో వాతావరణమును పరివర్తన చేయాలి.

**దేహము,దేహసంబంధాలతోఅతీతమై నష్టోమోహా :** ఈ స్థితిని ధారణచేసి డబుల్ లైట్‌గా కావాలి. ప్రవృత్తిలో ఉంటూ దేహసంబంధాలతో నివృత్తిలో ఉండాలి. దేహధారుల విస్మృతి, విదేహీ శివబాబా స్మృతి ఉండాలి. లౌకికమును అలౌకికం లోకి పరివర్తనచేయాలి. శివవంశీ ఆత్మిక దృష్టితో సోదర సంబంధం బ్రహ్మావంశీ ఆత్మికదృష్టితో సోదరీ సోదర సంబంధం స్మృతి ఉండాలి. కర్మలో సాకారీ దేహమును అధారంగా తీసుకొని ఆకారీ ఫరిస్తా నిరాకారీఆత్మగా అనుభవం చేసుకోవాలి.

**కొత్తదేమీ కాదనే స్మృతితో సదా విఘ్నజీత్:** ఏ విషయంలోను ఎందుకు?ఏమిటి?ఎలా? అనే సంకల్పాలు రాకూడదు. ఏది జరిగినా మంచే జరిగిందనే భావనఉండాలి.ప్రతి పరిస్థితిలోను స్వస్థితి స్థిరంగా ఉండాలి. ప్రతి దృశ్యమును ప్రతిపాత్రను త్రికాల దర్శి సాక్షీస్థితిలో చూడాలి. గతించిన విషయాలను చింతన వర్ణన చేయకూడదు. గతం, గతః అనుకుని ముందుకు వెళ్లాలి. విఘ్నాలను అనుభవజ్ఞులుగా చేసే శిక్షకులుగా భావించాలి.

**సదా ఏక్యురేట్ (కచ్చితం),అలర్ట్ :** ఈ విశేషతలు ప్రతి పనిలో పురుషార్థంలో ఎవరెడీగావుండాలి. నిర్లక్ష్యం, సోమరితనం ఉండకూడదు. ఏదైతే చేయాలో అది ఇప్పడే చేయాలి. ఇప్పడులేకుండా ఎప్పడూ లేదని గుర్తుంచుకోవాలి. ఆలోచన,మాటలు,కర్మలలో సమానతతో శ్రద్ధ చెకింగ్‌ఉండాలి. ప్రతిపనిని బాధ్యతగా భావించి, ఆలోచించి అర్థం చేసుకొని నిధానంగాచేయాలి,మాట్లాడుతూ సంకల్పాలు శ్రేష్ఠము సమర్థవంతమై వ్యర్థరహితంగా ఉండాలి.

**రాయల్,సింపుల్:**ఈవిశేషతతో బికారి నుండి రాకుమారుడు (బెగ్గర్ టు ప్రిన్స్) గా అవుతామనే నషాలోఉండాలి.రియాల్టీ (సత్యత) తో రాయల్టీ(మహానత)గాఅవ్వాలి. సింపుల్ (సాధారణం)గా ఉంటూ

శాంపిల్(నమూనా)గాఎగ్జాంపుల్ (ఉదాహరణ)గా అవ్వాలి. మాట, నడక, ముఖము, నడవడికలో రాయల్టీ కనిపించాలి. రాయల్ భావన శుభభావన రాయల్‌దృష్టి ఫరిస్తారూపం సుఖాన్నిచ్చి సుఖం తీసుకొనే ధారణ ఉండాలి.

**సంపూర్ణ సమర్పణ బుద్ధి :** ఈ విశేషత బ్రహ్మాబాబా ధైర్యమనే మొదటి అడుగును అనుసరించాలి. బ్రహ్మాబాబావలె తనువు, మనసు, ధనము, సంబంధము, సమయం, సంకల్పం. అన్నింటినీ ఈశ్వరీయ రుద్రజ్ఞాన యజ్ఞంలో సమర్పణచేయాలి. సంపూర్ణ సంపన్నమై కర్మాతీతస్థితిని పొందాలి. ఈ శిక్షణలను అనుసరించి మనసా మన్మనాభవ!స్థితి,వాచా జ్ఞాన రత్నాలదానం,కర్మణా ఏదిచేస్తే అది పొందుతామనే స్మృతిలో ఉండాలి.

**ఎకానమీ(పొదుపు)తోపాటు ఉదారత :**ఈరెండిటి సమతుల్యత ఉండాలి.దీనికి తోడుగా ఏక్‌నామీ (ఒకరిపేరు)ఏక్‌మత్ శ్రీమతంను అనుసరించాలి. సర్వఖజానాలతో నిండుగా అఖండదానీ మహాదానీయై సేవలోసఫలంచేయాలి. అలౌకిక పరివారానికి స్నేహ సహయోగములనివ్వాలి. శ్రేష్టకార్యాలలో పొదుపుచేస్తూ ఎకానమీ కోసం ప్లానింగ్‌బుద్ధి అటెన్షన్, చెకింగ్ నిర్ణయశక్తి ఉండాలి. తక్కువఖర్చు ఎక్కువలాభం పొందాలి.



**నిమిత్తభావన, నిర్మాణత, నమ్రత :** ఈ విశేషతల ధారణతో విశ్వనవ నిర్మాణ కర్తవ్యంచేసి సఫలతను పొందాలి.శరీరమును నిమిత్తంగా భావించి సేవలో స్వయాన్ని నిమిత్తంగా చేసుకొని ఎంత ఎదిగినా ఒదిగిఉండాలి. స్నేహ గౌరవాలనివ్వాలి. ఇతరులను ముందుంచాలి.

**సదా సర్వులపట్ల శుభచింతకులు శుభకామన,శుభభావన:** శుభచింతనభావనతో లైట్‌హౌస్ మైట్ హౌస్‌స్థితిలో శుభకామన శుభ భావనతో శుభసంకల్పాల కిరణాలను విశ్వంలో వ్యాపింపచేస్తూ మనసా సేవచేయాలి. దీనికొరకు ఏకాంతత, ఏకాగ్రత పాటించాలి. స్వచింతన శ్రేష్ఠ స్వమానస్థితి శుభ చింతన జ్ఞానరత్నాల మననం సాధనచేసి వ్యర్థచింతనమరియు పరచింతన సమాప్తం చేయాలి.

**విశ్వసేవాధారి,సర్వుల పరోపకారి:** ఈ విశేషత ధారణకై బాబాను అనుసరించి బాబా సమానంగా అవ్వాలి. విశ్వనవనిర్మాణ కార్యంలో బాబాకు సహయోగియై 'ఇచ్ఛా మాత్రం అవిద్య'గా ఉండాలి. స్వయాన్ని విశేషాత్మగా భావించి ప్రతిఒక్కరిలో విశేషతలను చూడాలి. వారిలోని అవగుణాలను, బలహీనతలను చూడకూడదు. యుక్తియుక్తంగా వారిలో ధైర్యం, ఉత్సాహము నింపి పరివర్తన చేయాలి. అపకారికి కూడా ఉపకారము చేస్తూ ఆత్మిక సేవాధారి నిర్విఘ్న సేవాధారియై మనసా వాచా కర్మణ విశ్వసేవ చేయాలి.

**సదా అతీతం, సర్వులకు ప్రియం:** ఈ విశేషధారణకై కమలాసన ధారిగాఅవ్వాలి. దేహము దేహసంబంధాలు, దైహిక పదార్థాలు, పాత స్వభావసంస్కారాలతో అతీతమవ్వాలి. చేయించేవారు చేయిస్తున్నారు.నడిపించేవారు నడిపిస్తున్నారనే స్మృతితో అతీతమవ్వాలి. సాక్షిద్రష్టయై కర్మ సంబంధంలో ఉంటూ కర్మబంధనతో విముక్తి పొందాలి. ఈ ఉన్నతస్థితిని పాటించి బాబాకు, స్వయానికి, పరివారమునకు సర్వులకు ప్రీతి పాత్రులుగా కావాలి.

**పవిత్రతా వ్యక్తిత్వంతో అథారిటీ:** ఈ విశేషత ఆధారంగా బ్రహ్మాబాబా సమానంగా నెంబరువన్ లిస్టులోరావాలంటే తీవ్రపురుషార్థీగా అవ్వాలి. మనసా వాచా కర్మణా సంపూర్ణ పవిత్రతను ధారణచేసి

సత్యమైన బ్రాహ్మణులుగా అవ్వాలి. బ్రహ్మచారియై పవిత్రత యొక్క మహత్వం సదాస్మృతిలోఉండాలి. పవిత్రత ఆది అనాది స్వరూపం, సుఖశాంతులకు జనని, అలౌకిక జన్మకుఆధారం, 21జన్మల శ్రేష్ఠ ప్రాలబ్దమునకు పునాది, అలౌకిక జీవితానికి శ్వాస శ్రేష్ఠఅలంకారం వరధానం. నేను పవిత్ర ఆత్మననే సదా స్వమానము యొుక్క స్వరూపంలో ఉండాలి.

**సదా ఉదారతతో ఆధారమూర్తి ఉద్ధారమూర్తి:** ఈ విశేషత ధారణతో ఉదాహరణమూర్తి, సఫలతా మూర్తి, ఆకర్షణామూర్తిగా కావాలి. ఉదారచిత్తంతో మనసాద్వారా శక్తులదానం, వాచాద్వారా జ్ఞాన దానం, కర్మణాద్వారా గుణదానం చేయాలి. సర్వాత్మలకు బాబా సంపదను ఇచ్చేదాతయై లైట్ మైట్‌ను ఇచ్చే మహాధానియై శుభ భావన దృష్టినిచ్చే వరదానీగా అవ్వాలి. స్వపరివర్తనతో విశ్వపరివర్తనకు ఆధారమూర్తి, ఉద్ధార మూర్తిగా అవ్వాలి.

**సదా దేహంలో ఉంటూ విదేహీ అశరీరి స్థితి:** ఈధారణ కోసం ఒక్క సెకన్‌లో నిరాకారీ, ఒక్క సెకన్‌లో సాకారీ డ్రిల్ సాధన చేస్తూ కర్మాతీతస్థితి సమీపతను అనుభవం చేయాలి. సర్వశక్తివంతుడైన బాబా స్మృతితో విదేహీస్థితిని తయారుచేసుకొని, దేహ ఆకర్షణలు దేహబంధనలనుండి విముక్తులుగా కావాలి. దేహమును చూడక దేహములోని ఆత్మను చూడాలి. దేహము చేసేది, ఆత్మ చేయించేదను స్మృతితో విదేహీస్థితినిఅనుభవంచేయాలి. అశరీరి స్థితి అంతిమపేపరులో పాస్ అగుటకు చాలాకాలంగా సాధన ఉండాలి.విదేహీ అశరీరి, నిరాకారీ స్థితిని, అవ్యక్తఫరిస్తాస్థితిని అనుభవం చేయుటకు బ్రహ్మాబాబాను ఫాలో చేయాలి.

**సత్యత యొక్క అథారిటీకి తోడుగా మాటలలో మధురత:** ఈ విశేషతలో స్నేహము,అథారిటీ,వినయం, మహానతలు కలిసిఉండాలి. స్వస్థితియందు మనసా వాచా కర్మణా సత్యత ఉండాలి. సేవలో సత్యత, స్వచ్ఛత ధారణ చేయాలి. నిశ్చింతత. హర్షితముఖిత కనిపించాలి. సత్యతతోపాటు సభ్యత, నమ్రత, దయాభావనలు ఉండాలి. ఈశ్వరుని సత్యం శివం సుందరం అని కీర్తిస్తారు. సత్యమైన హృదయముంటే బాబా సంతృప్తి పడతారు. సత్యమైన హృదయంతో మనోభిరాముని హృదయ సింహాసనాధికారిగా కావాలి.

**సదా నిరాకారి నిరహంకారి నిర్వికారిస్థితి:** ఈ ధారణతో నిమిత్త భావన, వినయం ఉండాలి. బ్రహ్మాబాబా సమానంగా కర్మాతీత స్థితి అనుభవం చేయుటకు నిరాకారిస్థితిలో,సాకారి ఆధారంతో దేహానికిఅతీతమై కర్మచేయలి. ఈ సాధనతో నిరహంకారి, నిర్వికారి స్థితి ధారణచేయాలి. సాకారంలో ఉంటూ నేను నిరాకారిఆత్మను, ఆకారిఫరిస్తానేస్మృతిలోఉండాలి. సాకార బ్రహ్మాబాబా ఉచ్ఛరించిన చివరి మహావాక్యం 'నిరాకారి, నిర్వికారి, నిరహంకారిభవ! అనేది సదా స్మృతిలో ఉండాలి.

విశ్వకాళ్యాణకారి శివబాబా ఏకైక శుభకామనఆశ పిల్లలందరినీ తనసమానంగా సంపూర్ణముగా సంపన్నంగా తయారు చేయడం. విశ్వసేవాధారీ బ్రహ్మాబాబాఏకైకశుభచింతనతోకూడిన ఆశయం బ్రహ్మావత్సలందరిని శివబాబాకు సంపూర్ణ వారసులుగా తయారుచేయడం. తీవ్ర పురుషార్థీ బ్రహ్మావత్సల ఒకేఒక శుభసంకల్పం లక్ష్యం బాప్‌దాదాల శుభఆశను ఆశయంను సాకారం చేయడం. కావున దృఢ ప్రతిజ్ఞచేసి తండ్రిని అనుసరించండి.■



మీ స్మృతి భావన దృష్టిని అలౌకికంగా తయారుచేసుకునే
సర్వ ఆకర్షణముక్త భవ !





# అలౌకిక అనుభవం



● రాజయోగి బి.కె. రమేష్ షా.

నేను పితాశ్రీ బ్రహ్మాబాబాను కలుసుకున్నప్పుడు నాకు అంతగా పితాశ్రీ గొప్పతనం గురించి పరిచయం లేదు. బాబా హాస్పిటల్ గదిలో పడుకుని ఉన్నారు. అదిచూసి అజంతా ఎల్లోరా గుహల్లో శిలపై పడుకున్న బుధ్ధవిగ్రహాన్ని చూస్తున్నట్లని పించింది. ఆయన స్థానం వాస్తవంగా ధర్మస్థాపకులకంటే శ్రేష్టమైందనే విషయం నాకు తరువాత అర్థమైంది. నా బుధ్ధికి, చూడగానే బాబా చాలాగొప్పవ్యక్తి మహాన్ఆత్మ అనిపించింది.

### ఆదర్శట్రస్టీ

ఒక ఇంటిని నడిపించడానికే ఎంతోకష్టం కాని ఇంతపెద్ద సంస్థను ప్రారంభంచేసి ఎన్నో సేవాకేంద్రాలు స్థాపన, పాలన చేస్తూకూడా పితాశ్రీ అన్నివిష యాలలో అతీతంగా, నిశ్చింతతో నిర్వికల్పంగా ఉండేవారు. ఒకవేళ నిమిత్తభావం అనేదానికి ఉదా హరణ చూడాలంటే బ్రహ్మాబాబానే ఆదర్శం. ఆయన తనదగ్గరున్న దంతా త్యాగంచేసి సఫలం చేసుకున్నారు. తన పురుషార్థంతో సమస్త మానవ సాంప్రదాయం లోని ధర్మాలన్నింటికన్నా సర్వశ్రేష్టం, సర్వోత్తమైన ప్రధమనారాయణ పదవిని పొందారు. పురుషార్థం దృష్టితో చూస్తే ఈ సృష్టిరంగస్థలం పైన సుమారు700 కోట్లకు పైగా వున్న మానవాత్మలందరిలో ఆయన నెంబర్‌వన్ స్థానాన్ని పొందారు. ఒకసామాన్య విశ్వ విద్యాలయంలో ప్రధమస్థానం వస్తేనే ఎంతో సంతోషముంటుంది. దానికి ఎన్నోరెట్లు ఉన్నతమైన పదవినిపొందేసౌభాగ్యంలభించినా కాని అన్నింటికి అతీతంగా వుండే వారు. బాబాకు తన పదవిగురించి ఎప్పుడూఅహంకారంవుండేదికాదు, చాలా వినయంగా వుండేవారు.

### బాబా ప్రతి విషయంలోనూ ఆదర్శం

ఉన్నత స్థానం పొందాలంటే నంబర్‌వన్ విద్యార్థి అవ్వాలి. పరమాత్మ మనందరికి సత్యమైన శిక్షకుడు ఆయన బ్రహ్మాతనువులో వచ్చి మురళీ వినిపిస్తారు. ఒక్కో సారి శివబాబా మురళీ చెబుతూ తనకర్తవ్యాలను పూర్తిచేయడం కోసం కొద్ది సమయమైనా బాబా రథంనుండి శెలవుతీసుకొనేవారు ఆసమయంలోకూడా బ్రహ్మాబాబా ఆదర్శవిద్యార్థియై అంతేసులువుగా శిక్షకుడిస్థానంలో మురళీ నడి పించేవారు. ఈ తేడా ఎవరికీ తెలిసేదికాదు.బాబామాటల్లో అంతే శక్తి,భాషలోదివ్యత, శైలిలో సౌమ్యత వుండేది. గుడ్డివారికి వెలుగును, మూగవాడికిమాటను,అలజడిలో వున్నవారికి దారిని చూపించే విధంగా వుండేది.

వేము క్రొత్తగా జ్ఞానంలో వచ్చినప్పడు ఒకసారి ముంబైలో బాబా వచ్చినపుడు బాబాతో నేను అడిగాను.నాకు బాబా మురళీ చెబుతున్నప్పడు వ్రాసుకోవాలని పిస్తుంది. దానితోపాటు మీ ముఖారవిందం చూస్తూ మురళీ వినాలనిపిస్తుంది. మీరు మురళీకి వచ్చేముందు నోట్సు తయారు చేస్తారుకదా! అది ముందే మాకిస్తే వ్రాసుకోవడానికి బాగుం టుందని అడిగాను. అపుడుబాబా నేనేమి తయారుచేసుకోను అని చెప్పారు.

బ్రహ్మాబాబా ఏ పుస్తకం చదువుకునిచెప్పరు. బాబాకు

ఏది చెప్పాలో అప్పటికప్పడే చెప్పే వారు. బాబాలో సమయస్ఫూర్తి, బుద్ధిలో చమత్కారం ఆలోచనల్లో గుహ్యత వుండేది.

ఒకసారి మేము కారులో ముంబై నుండి పూనా వెళ్ళాము. దారిలో ఒకచోట కూర్చుని మాతో తీసుకెళ్ళినటిఫిన్ తిన్నాము. తిరిగి వచ్చేటప్పడు ఆ స్థానాన్ని గుర్తు చేయగా అప్పడుపితాశ్రీ అలాంటి విషయాలు ఎందుకు గుర్తు చేస్తావు, ఏ విషయంలో పుణ్య సంపాదన వుంటుందో అవే విషయాలు గుర్తుచేయాలన్నారు. మిగతా చింతనలలో సమయం శక్తి నష్టమౌతుంది అని అన్నారు. బాబా శ్వాస శ్వాసలో శ్రద్ధపెట్టే వారు, పిల్లలకూ నేర్పించేవారు.

**సేవాకార్యంలో శిక్షణ**

ముంబైలో మేము బాబాతో ఉదయం వాకింగ్ వెళ్ళినప్పడు బాబామాకు ఈశ్వరీయ సేవ ఎలా చేయాలో నేర్పించారు. గార్డెన్‌లో వచ్చేవారికి ఈశ్వరీయ సందేశం ఎలా ఇవ్వాలని క్రొత్త క్రొత్త విధానాలు నేర్పించేవారు. మన మైతే ఒకసారి ప్రదర్శిని నేర్చుకుంటే మాటిమాటికి అదే చెబుతాము కానీ పితాశ్రీ ఆదర్శశిక్షకుడు ఆయన పిల్లలను రకరకాల అస్త్ర శస్త్రాలతో అలంకరించేవారు.

ఆరోజుల్లోఅనేకమంది అమెరికా సన్యాసులు భారత పర్యటనకు వచ్చారు. వారిని కలుసుకునే సమయం మధ్యాహ్నం. వారికి జ్ఞానం ఎలా చెప్పాలని చెబుతూ పితాశ్రీ కాళ్ళకుచెప్పలువేసుకోవడం కూడా మర్చిపోయారు. పితాశ్రీ కేవలంమమ్మల్ని సేవకి పంపించే టప్పడేకాదు తిరిగివచ్చినతరువాత కూడా అన్నివిషయాలు తెలుసు కునేవారు.

పితాశ్రీ ఒకసారిఢిల్లీలో ముద్రిం చబడిన జ్యోతిస్వరూప చిత్రం గురించి చెప్పారు. పరమాత్మ స్వరూపమేమి అంతపెద్దది కాద న్నారు. ఈ విషయం గురించి చెప్పమని నేను పితాశ్రీని అడిగితే అప్పడు బాబా కొంతమంది పిల్లలుయోగంలో కూర్చునేటప్పడు చిత్రాన్ని ముందు పెట్టుకుని కూర్చుంటారు. ఇది భక్తిమార్గం యొక్కసాంప్రదాయం.ఈవిధంగా సత్యమైన యోగం కుదరదు. అందుకే బాబా ఈ మురళీ ఇలా నడిపించారన్నారు. ఈవిధంగా సూక్ష్మ విషయాలను అర్థం చేసుకునే టప్పడు ఎలాంటి పొరపాట్లు చేయకూడదని బాబా చాలా జాగ్రత్తగా వుండేవారు.

పరిస్థితి ఎదురుగా వున్నవ్యక్తి మనసును గుర్తించి అర్థం చేసు కునే అద్భుతమైనశక్తి పితాశ్రీది. కలుసుకోవడానికి వచ్చినవ్యక్తి ఏ ఆలోచనతో వచ్చాడనేది బాబా తెలుసుకునేవారు వారిమనసును జయించే అద్భుత విధానంకూడా పితాశ్రీకి తెలుసు.

కొంతమందికన్యలు మధుబన్ వచ్చినపుడు.మేము ఆ కన్యలకు సెమినార్ చేయాలనుకున్నాము. నేను బాబా దగ్గరకు వెళ్ళగానే అడగకముందే అబ్బాయి! సెమి నార్‌చేయాలనుకుంటేచేసుకోండి అనిచెప్పారు. అలానే ముంబైలో ప్రదర్శిని సెట్‌లు ఒకేసారి రెండు సెట్‌లు తయారుచేశాము. నేను కలకత్తాలో ప్రదర్శినీ సేవ చేయా లనుకున్నాను, పితాశ్రీ ఒక్క క్షణంలో అన్ని విషయాలు ఆలోచించి అన్ని ఏర్పాట్లు చేశారు. కలకత్తాలో ఎలాంటి పరిస్థితులు ఎదుర్కొవాలోకూడా వివరించి అన్ని విషయాలు చెప్పారు.

**నిర్మలమైన హృదయం**

నా జీవితంలో పరివర్తనకు ఆధారం పితాశ్రీయే.1953నుండి ఈశ్వరీయ విశ్వవిద్యాలయ సంపర్కంలోవున్నా నాబుద్ధి ఈ జ్ఞానంలో చాలావిషయాలు స్వీక రించడానికిసిద్ధంగాలేదు.అయినా పితాశ్రీ మమ్మల్ని మౌంట్‌ఆబూ రమ్మన్నారు. 1961లో మేము మధువనం వెళ్ళాము అక్కడ సోదరీ సోదరులతో మాట్లాడి అనుభవాలు వినుటకు పితాశ్రీతో 10రోజులుఉండటానికిఅవకాశం లభించింది. అయినా నా మనసు కరగలేదు. వీడ్కోలు సమయంలో పితాశ్రీ మధువనం వెనకదారిలో ఉన్న వృక్షందగ్గరకు వచ్చారు. విడ్కోలుసమయంలో పితాశ్రీ

కళ్ళలో స్ఫటికసమానంగా ప్రేమ పూర్వకమైన రెండు ముత్యాలు మెరిసాయి. ఆ ముత్యాలు చూసి నా హృదయంద్రవించి నాలో చేతన జాగృతమై ఒక్కక్షణంలో ధృడసంకల్పంచేశాను. పితాశ్రీ హృదయం, ఎంత నిర్మలం ప్రేమ సంపన్నమైంది. ఇంత ఉన్నతమైన శ్రేష్టమైన గొప్పవ్యక్తి అయినా నాలాంటి సాధారణమైన వారికి ప్రేమనిస్తున్నారు. నిస్వార్థ ప్రేమ నిచ్చే మహాన్‌కర్తవ్యం అలౌకిక వ్యక్తులే చేయగలుగుతారు. నేను పితాశ్రీనయనాల్లోని ముత్యాలను ఏరుకునే హంసను ఎందుకు కాకూడదు? వెయ్యిమాటలు మాట్లాడినా కాని పితాశ్రీ కళ్ళల్లోని రెండు ప్రేమతో కూడిన ముత్యాలు చేశాయి. ■

## కథామృతం



# వినయం

ఒక సన్యాసి చాలా వృద్ధుడు అయ్యాడు తన అంతిమ సమయం దగ్గరపడిందని గ్రహించి తన శిష్యులందరినీ దగ్గరకు పిలిచి ప్రతిఒక్కరితో కొంచెం నా నోటిలోకి చూడండి శిష్యులారా! ఎన్నిపళ్ళు మిగిలి ఉన్నాయని ప్రశ్నించాడు. ప్రతి ఒక్కరూ పళ్ళు చాలా సంవత్సరాల క్రితమే ఊడిపోయాయి గురూజీ! ఒక్క పన్ను కూడా లేదని చెప్పారు.

అపుడు సన్యాసి నాలుకైతే ఉందికదా! అన్నాడు. అందరూ అవునండీఅన్నారు. సన్యాసి ఇదెలా జరిగింది? నాలుకైతే జన్మించినపుడేఉంది, పళ్ళు అయితే దానికి చాలా వెనుకవచ్చాయి, వెనుక వచ్చినవి వెనుక వెళ్ళాలికదా! మరి ఈ పళ్ళు ముందే ఎందుకు వెళ్ళి పోయాయని ప్రశ్నించాడు. శిష్యులు మేము దీనికి కారణం అర్థం చేసుకోలేకపోయామని అన్నారు. అపుడు సన్యాసి అతి గంభీరంగా శాంత స్వరంతో ఇది చెప్పడానికే నేను మిమ్మల్ని పిలిచాను, చూడండి ఈ నాలుక ఇంతవరకూ ఎందుకు ఉండిపోయిందంటే ఇందులో కఠినత్వంలేదు. మరి ఈ పళ్ళు వెనుక వచ్చి ముందు రాలిపోయాయి, ఎందుకంటే ఇవి చాలా గట్టిగా ఉండేవి, వీటికి తమ గట్టితనం పై చాలా గర్వంఉండేది. ఈ కఠినత్వమే త్వరగా ఊడిపోవడానికి కారణమైంది.అందువలనపిల్లలూ! చాలాకాలం వరకూ జీవించాలని వుంటే వినయంగా ఉండండి కాని కఠినంగా కావలదని చెప్పాడు.■

## జై కొట్టు



బేధాభిప్రాయాలుకు ఫుల్‌స్టాప్ పెట్టు
శివబాబాజ్ఞానమే జీవితంలో తొలిమెట్టు
మాటతీరులోనే మాధుర్యం పంచడం చేపట్టు
వినమ్రతలోని అమృతం దాగుందని గ్రహించినిలబెట్టు
సేవ అనుభూతులను స్వీకరించి స్వార్థబుద్ధిని అరికట్టు
మాయ అనేభూతాలను ఏ రూపంలోవచ్చినా మెలిపెట్టు
ఇతరులలో లోపాలు కన్నా మనలో ఉన్న లోపాలను కనిపెట్టు
కర్మలను బట్టి కాలగమనంలో జరిగే డ్రామాకి జై కొట్టు
సత్యయుగానికి సారథిగా వెయ్యాలి సాహసపు మెట్టు
ప్రతి ఒక్కరిలో ఆత్మాభిమానిస్థితికై ప్రయత్నం మొదలుపెట్టు
అందరూ తమవంతు సేవ చేస్తామని వేయండి బాబాపై ఒట్టు

- బి.కె. సత్య నారాయణ, రాంనగర్, సికింద్రాబాద్,



# స్నేహంలో సహనం

సహనశక్తిని ఆచరించడం అనేదిపరాక్రమంతోకూడిన పని. దీనిని సవాలుగా తీసుకున్న వారు ప్రతి సమస్యను సరళంగా ఎదుర్కోగలరు.సహించడమనగా సమస్యఅనే పరీక్షలో పాస్‌కావడం. దేహాభిమానంవలన మనం సమస్యనుపెంచుకుని బయటకు వెళ్ళేదారిని మూసివేసి అందులో ఇంకాలోతుగా చిక్కుకుపోతాము. సమస్యను మననుండి వేరుచేసినచో సమస్య స్వతహాగానే బలహీనమైపోతుంది. అపుడు సహించడం తేలికవుతుంది.

నిమిత్తభావంఉన్నచోటసమస్య పారిపోతుంది.నిమిత్తభావమనగా నేను కేవలం కర్మచేయాలి, నేను యజమానిని కాదు, ఈ సృష్టి రంగస్థలంపై నాపాత్రను అభినయిస్తున్నాను, విశ్వం ఒక పరివారం ఇందులో నేను ఒక సభ్యుడను మాత్రమే, ప్రతి పరివారానికి ఒక పెద్ద ఉంటాడు, విశ్వపరివారానికి పెద్ద స్వయంగా భగవంతుడు. నేను అందరికన్నా గొప్పవాడిని కాదు నేను నా పాత్రకు న్యాయం చేయాలి.నేను నాపాత్రను చక్కగా అభినయించాలని వుండాలి.

అమెరికాలో ప్రసిద్ధిచెందిన కవి ఎలినోర్‌రూజ్‌వెల్ట్ 'మీయొక్క అంగీకారం లేకుండా ఎవరూ మిమ్మల్ని దుఃఖపెట్టలేరు'అన్నారు. నిమిత్తభావంలో ఏ ప్రతిక్రియ అంటూ ఉండదు. పరిస్థితిని అర్థం చేసుకోవాలన్న భావన ఉంటుంది. ఎవరైనా చెడిపోయిన పండుఇస్తే ఎలాఅనిపిస్తుంది? స్వీరించం కదా. అలానే ఎపుడైనా ఎవరైనా శపించినచో దానిని స్వీకరించం కదా. స్వీకరిస్తే మనసు కలుషితమైపోతుంది.

ఆశీర్వాదాలు అంటే శుభభావనలతో అశుభభావనగల వారిని శభచింతకులుగా చేయడం. ఈ విష యంలో అనుమానమేలేదు. తరచుగా మనం ఆలోచిస్తాము ఈ పరిస్థితి కొంచెం సరైతే నేను సరైపోతాను అనుకుంటామే కాని ఇందులో పరిస్థితులు మారవు మనషులూ మారరు. మనలో మార్పురావడం ప్రారంభమైతే రెండవ వైపుకూడా మార్పు వచ్చే అవకాశంఉంటుంది. సహనశక్తితో ఎల్లప్పడూ ప్రతిఒక్కరిపై శుభ భావనల ఆశీర్వాదాలిస్తుండాలి.

సహనశక్తితో సంబంధాలలో మనం ఆశీర్వాదాలు మంచి వ్యవహారం విశ్వాసంతో మన శ్రేష్ఠ భావనల బ్యాంకులో పొదుపుచేసి పొదుపుఖాతాను వృద్ధిచేసుకోవచ్చు. సంబంధాలను పొదుపు చేయడం వలన మనం స్థిరమైన సుఖాన్ని పొందగలం. తల్లి పిల్లల సంబంధంలో తల్లి తన సర్వస్వాన్ని త్యాగంచేసి పిల్లలనే తన సర్వస్వంగా భావిస్తుంది.తనను పిల్లల పాలనకు నిమిత్తంగా భావిస్తుంది. ఈ నిమిత్తభావంతో పొదుపు ప్రారంభమవుతుంది. వంద జన్మలెత్తికూడా తల్లిఋణం తీర్చుకోలేరని అంటారు.

ఈ విషయంలోఅయితే తల్లికి భగవంతునికన్నాఉన్నతమైనస్థానం ఇవ్వబడింది. మరి ఈ స్థానాన్ని ఆమె సహనశక్తితో పొందింది. ఇది ఒకఉదాహరణ. ఎంత సహిస్తామో అంతపొదుపుచేస్తాం. సహించుకునేవారే చక్రవర్తులవుతారు.

ఒక మిత్రుని అనుభవం నా పొరుగింటి ఆయనకు నాపై ఈర్ష్య ఉండేది. ఎదురుపడినపుడు కోపంతో ముఖం తిప్పకుని వెళ్ళేవాడు. నేను సహించేవాడిని. ఒకరోజు మా మధ్య సంబంధంలో జమాఖాతా ఏమీ లేదు. బహుశ బ్యాంకులో ధనం జమలేనపుడు బ్యాంకువాళ్ళతో ఇచ్చిపుచ్చుకొనేవి ఏమీఉండవుకదాఅని ఆలోచించాను. నాకు, పొరుగింటాయన మధ్య శ్రేష్ఠభావనా బ్యాంకులో ఖాతాతెరచి కొంత జమచేయవలసి ఉంటుందనిపించింది.

కొన్నిరోజుల తర్వాత ఒకమంచి సందర్భం వచ్చింది. నేను ఒక మిత్రుని వద్దకు ఒక కార్యక్రమం సందర్భంగా వెళ్ళగా అచట నాకు రెండు విలువైన పెన్నులు బహుమతిగా లభించాయి. ఒక మిత్రుడు ఇంకొక మిత్రునికి బహుమతి ఇస్తాడు కదా పక్కింటి వ్యక్తిని కూడా మిత్రునిగా చేసుకోవాలి కావున బహుమతి ఇవ్వాలి వీటిలో ఒక పెన్ను అతనికి ఇవ్వడం వలన మా స్నేహానికి పునాదిపడి స్నేహమనే అంతస్తులు నిలబడతాయని నిర్ణయించుకున్నాను.

నేను సరాసరి అతనివద్దకు వెళ్ళి నమస్కారంచేసి మీరుఎలా ఉన్నారని అడిగాను. అతను బలవంతంగా ముఖంపైచిరనవ్వు తెచ్చుకునే ప్రయత్నం చేస్తూ అతడు బావున్నానన్నాడు. నేను మీకోసం బహుమతిగా ఒక పెన్ను తీసుకొని వచ్చాను అంటే అతడు నాకుఅవసరంలేదన్నాడు.దయచేసి తీసుకోండి లేనిచో నా మనసు బాధపడిపోతుందన్నాను. అతడు సహజంగా ఉండలేకపోతున్నాడు ఎందుకో అతని గతవ్యవహారం అతనిని ఆపివేస్తూ ఉంది.

మరలా నేను దయచేసి తీసుకోండి అన్నా తన అసమర్థతను వ్యక్తం చేస్తూనే ఉన్నాడు. చివరకు సహజమై సిగ్గుపడుతూ నాదగ్గర ఉంది. మీరేఉంచుకోండి అన్నాడు. ఇది విన్న నేను సరే మంచిది అంటే చాలా సంతోషపడ్డాడు. నేను తిరిగి వచ్చేశాను. ఆ తరువాత నుండి రోజూ మొదటి చిరునవ్వు అతని వైపునుండి వచ్చేది. నేను స్నేహంలో ఒకవేరు ఇంకా కలిసిందని సంతోషపడ్డాను సహనశక్తితో మనంమన సంబంధాలను స్నేహయుక్తంగా జీవితాన్ని ఆనందమయంగాతయారుచేసుకోవచ్చు.

ఒకసారి మహిళాసశక్తికరణ చర్చ జరిగే సమయంలో ఒక గ్రామీణమహిళ తన అనుభవం వినిపించింది.నేను రైతుపరివారం నుండివచ్చాను. నాకు ఒక మరిది, మూడు సంవత్సరాల బిడ్డకూడా ఉన్నారు. మేము చాలా నచ్చజెప్పి మరిది వివాహం చేశాము. కొత్త కోడలు వచ్చింది. వచ్చీరాగానే సంస్కారాలు కలుపుకోవడంలో సమస్య ఏర్పడింది. నాపైచిరాకు పడడం, చిన్న బిడ్డడైతే ఆమెకంట్లో నలుసు అయ్యాడు. ఇంత జరుగుతున్నాకానీ నేను ఆమె ప్రతివిషయాన్ని సహిస్తూ స్నేహంతో నవ్వేసేదాన్ని.

ఒకరోజు ఆమె వంటచేస్తుంటే చిన్న బిడ్డ ఆకలితో ఉన్నాడు వాడు పిన్నినికూడా అమ్మలానే భావించేవాడు. వాడు ఆమెదగ్గరకు వెళ్ళి పిన్నీ! నాకు ఆకలిగా ఉంది తినడానికి ఏమైనా పెట్టమన్నాడు. ఆమెగట్టిగా అరుస్తూ ఫో! మీ అమ్మను అడగమంది. బిడ్డ ఏడుస్తూ ఇవ్వు నాకు ఆకలిగా ఉంది. తినడానికి ఏమైనా ఇమ్మన్నాడు ఆమెకి సహనశక్తి తక్కువ కోపంతో ముఖం ఎర్రబడి చివరకు పొయ్యిలో మండుతున్న కట్టెనుతీసి పిల్లవాడిపై విసురుతూ ఇక్కడినుండి పోతావా లేదా అంది. కాలుతున్న కట్టె తగిలి బిడ్డకాలు కాలిపోయింది. వాడు పెద్ద పెద్దగా అరవసాగాడు. సరిగ్గా అదే సమయంలోనేనుఇంట్లోప్రవేశించాను, వాడిని ఒడిలోకి తీసుకొని బుజ్జగించాను కోపంతో ఆమెచేసిన ఈ పని జరిగిపోయింది.

ఆమె నాభర్తకు ఈవిషయం తెలిస్తే ఏం జరుగుతుందోనని భయపడసాగింది. బిడ్డవద్ద ఉదాసీనంగా నిలబడి నేనేం చేస్తానోనని చూడసాగింది. నాకు కూడా పరీక్షే, నా వ్యవహారంతో ఇల్లు వేరైపోవచ్చు. నేను మనసును కఠోరంగా చేసుకొని ఏ ప్రతిక్రియ



**సోమరితనం యొక్క భిన్నభిన్న రూపాలను సమాప్తంచేసి**
**సదా ఉల్లాసంగా వుండే తీవ్రపురుషార్థీ భవ !**



కూడా వెంటనే చేయకూడదని ఆలోచించాను. ఈమెకూడా నా చిన్నచెల్లెలు ఈమెలో సహన శీలత లోపించింది. కాని నేను సహనశక్తి గలదానిననే ఉదా హరణ చూపించాలని నాకు నేను అర్థంచేయించుకున్నాను.

నేను సోదరీ! భయపడకు తప్పులు జరుగుతూనే ఉంటాయి పిల్లలు పరుగులు తీస్తూ పడిపోతే దెబ్బ తగులుతుందా లేదా? ఇది కూడా అలానేతగిలిందని అను కుంటాను.బిడ్డతోబాబూ!వెళ్ళు పిన్ని నీకు లడ్డుయిస్తుంది. నేని పుడు నీకాలుశుభ్రంచేసి పట్టీ వేస్తాను నీవు ఏడవకు అన్నాను. లడ్డుపేరు వినగానే వాడు ఏడుపు ఆపేశాడు. నేనుకాలిన దానిపై పచ్చి బంగాళదుంపరుబ్బి కట్టాను. ఆమె మనసుకరిగిపోయింది.

నేటివరకు నేను అక్కతో చెడు గానే వ్యవహరించాను కాని సహించడంలో ఆమె నాకన్నా చాలా ముందుకు వెళ్ళి పోయింది. నేడు నా వ్యవహారమైతే ఒక రాక్ష సిలా ఉంది. అయినా కానీ అక్క దేవతా వ్యవహారం స్నేహం వర్ణించ లేనిదిఅనిఅనుకుంది.ఈ విధంగా సహనశక్తితో ఆమె హృదయంలో ద్వేషానికి బదులు ప్రేమనిండి పోయింది. కళ్ళ నుండి పశ్చాత్తాపం, కన్నీళ్ళు ప్రవహించసాగాయి. ఆమె పరుగుతీసుకొనివెళ్ళి లడ్డు తీసు కొనివచ్చి తనఒడిలో కూర్చో బెట్టుకొని చాలాప్రేమగా బిడ్డకు తినిపించసాగింది.

కొంచెం సేపటికి అన్నదమ్ము లిద్దరూఇంట్లోప్రవేశించారు. వారు బిడ్డను ఆవిడ ఒడిలోకూర్చుని లడ్డుతినడంచూసి అందరూ సంతోషంగా ఉండసాగారు ఇల్లు స్వర్గంకన్నా కూడా అందంగా తయారయింది. ఈ అద్భుతం స్నేహంతో కూడిన సహనశక్తిదే■

## విముక్తిభవ !



*చింతలు, భయాలనుండి దూరమవ్వాల నుకుంటే భగవంతుడు మన సంరక్షణను, బాధ్యతలను స్వీకరించారని భావించాలి. మీ బాధ్యతను వారికి అప్పగించినప్పుడు వారు చెప్పిన వాటికి మధ్యలో అడ్డుచెప్పకుండా వారి ఆజ్ఞలను పూర్తిగా పాటించాలని మనసులో స్పష్టమైన భావన ఏర్పరచుకోవాలి. వారి ఆజ్ఞలను పాటించడానికి మీరు సంసిద్ధులుగా ఉన్నట్లయితే ఇకమీరు దేనికీ భయపడాల్సిన అవసరం లేదు. మన జీవితమనే నావ మనం చేసిన గతకర్మల ఫలితం కారణంగా కెరటాలనడుమ ఊగిస లాడవచ్చు. కాని నావకు చుక్కానిలా భగవంతుడు ఉన్నారు కనుక ఎప్పుడూ మునగదు. కానీ ఒకవేళ మన ఆత్మవిశ్వాసాన్ని పోగొట్టే భయాలు మనల్ని ముట్టడించినట్లయితే నావలోని ప్రయాణీకులు భయంతో పరుగులు తీసినప్పుడు నావ తలక్రిందులైనట్లుగా, మన జీవితమనే నావ కూడా తలక్రిందులై కష్టాల కడలిలో మునిగిపోయే అవకాశంఉంది. కనుక, మీ నావ తలక్రిందులవుతుందేమో అన్న భయంఉంటే ఆ భయాన్ని తీసెయ్యండి. ఎందుకంటే ఆ భయమే నష్టాలకు, భీతికి కారణమవుతుంది. ఉప్పెనలా ఎగిసిపడే కెరటాన్ని చూసి చింతించక అది మనం చేసిన గతకర్మల ఫలితమేనని అర్థం చేసుకోవాలి. ఇటువంటి కెరటాలనుదాటి వెళ్ళాలంటే భగవంతుడు మాత్రమే మనల్ని తీరాన్ని చేర్చగలరు. సమర్పణ బుద్ధితోవుండండి వారి ఆజ్ఞలను ఉల్లంఘించవద్దు. మీ కోరికలను హద్దులు దాటనివ్వద్దు. మీ బుద్ధిని స్థిరంగా పెట్టుకోండి మీ బాధలను భయాలను భగవంతునికి అర్పించి వారి నుండి విముక్తిభవ! అనే వరదానం పొందండి.*



# అద్భుత జీవనయాత్ర

ఆదిపిత బ్రహ్మాబాబా వ్యక్తిత్వం పరమాత్మసమానమైనది. ఆయనగురించి ఎంతవర్ణించినా తక్కువేఅనిపిస్తుంది. అసలు బ్రహ్మాబాబా శివపరమాత్మను అర్థం చేసుకున్నంతగా మనం అర్థం చేసుకున్నామా? అని అనిపిస్తుంది. బ్రహ్మాబాబా జీవితంలో 18 అధ్యాయాలున్నాయి.వాటిగురించి తెలుసుకుందాం.

బ్రహ్మాబాబాలో శివబాబా ప్రవేశించినప్పటికి సామాజిక, ఆర్థిక, రాజకీయ పరిస్థితులు గురించి కూడాతెలుసుకోవాలి. ఆ సమయంలో మొదటిప్రపంచయుద్ధం జరిగిపోయింది. రెండవ ప్రపంచ యుద్ధానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి. రాజకీయాల్లో అలజడి నెలకొంది. పురుష ప్రధానమైన సమాజం, స్త్రీలు అలంకరణలో పూర్తిగా మునిగిపోయిన అజ్ఞాన అంధకారం సమయం. దాదాలేఖి రాజ్‌నుండిసంపూర్ణ బ్రహ్మాబాబాగా మారేవరకు సాగిన జీవనయాత్ర.

## సమర్పణ, నిశ్చయం

ఇంతపెద్దవ్యాపారంప్రపంచంలో ఇంత ప్రతిష్ట , సుఖ, సంపదలతో సుసంపన్నమైన వ్యక్తి, 12 మంది గురువులు,ధార్మికవ్యక్తిత్వంఅలాంటి వ్యక్తిలో అకస్మాత్తుగా పరమాత్మ ప్రవేశించి జ్ఞానస్వరూపం, ప్రకాశ స్వరూపం, ఆనందస్వరూపం శివోహం,శివోహం. ఇది ఎంతపెద్ద సమర్పణభావం, నిశ్చయబుద్ధి. పరమాత్మ ప్రవేశించిన తరువాత తన అస్థిత్వం ఆలోచనలు, నేను అనేదాన్నే బాబా త్యాగం చేసేశారు. శివబాబానే బ్రహ్మాబాబాద్వారా తన కర్తవ్యాన్నిచేసేవారు.

బ్రహ్మాబాబాయాత్ర సమర్పణత, నిశ్చయంతో మొదలై మెల్లమెల్లగా నిశ్చయం స్వమానం రూపంలో మారిపోయింది. సమర్పణ స్థూలం నుండి సూక్ష్మమైంది. పరమాత్మ ప్రవేశంతో మహిమ, మాట, సేవ, అన్నీ పరమాత్మకే చెందుతాయి. పరమశక్తి ముందు సంపూర్ణ సమర్పణతో నిశ్చయబుద్ధియై పరమాత్మపట్ల అంకితభావంతో వున్నారు.

## త్యాగం, వైరాగ్యం

ఎంతోపెద్దవ్యాపారం,సంపదను కాదని ఒక్కసారిగా ఇవి వజ్రాలు కాదు రాళ్ళు. ఇపుడు జ్ఞానమనే వజ్రాలను జమచేసుకోవాలి. ధారణచేయాలి అని ఒక్కసారిగా త్యాగంచేసేశారు. వైరాగ్యంకూడా స్థూలం నుండి మొదలై సూక్ష్మమవుతూవచ్చింది.నేను అనేదాన్ని కూడాత్యాగంచేశారు,అనేఆలోచన కూడాలేదు.అన్నీవున్నాకాని ఏదీ తనది కాదనేస్థితిలో వుండేవారు. వైరాగ్యం లేకపోతే పరమాత్మతో అనురాగం ఎలాఏర్పడుతుంది అని చెప్పేవారు.

## బ్రహ్మచర్యం, పవిత్రత

ఈ మహాయజ్ఞంలో ఎన్ని విఘ్నాలువచ్చినా, మిత్రులు శత్రువుగామారినాకాని బాబా పవిత్రతా మార్గాన్ని వదల్లేదు అదేయజ్ఞానికి ఆధారమైంది. 'బ్రహ్మచర్యం' మెల్లమెల్లగా 'బ్రహ్మాచర్యం'గా అనగా బ్రహ్మాబాబానే అనుసరించే విధంగామారాలి.స్వప్నంలో కూడా అపవిత్రత ఉండకూడదంటే మనం ఈయాత్రలో ఎంతవరకు ముందుకెళ్తున్నామని గమనించుకోవాలి. బ్రహ్మాబాబాజీవితంలో పవిత్రతకై ఎన్నివిఘ్నాలు వచ్చినా తన మార్గాన్ని మార్చుకోలేదు.

### ఇముడ్చుకోవడం, ఎదుర్కోవడం

మొదటి నుండి నాస్తికులతో వ్యతిరేకత ఎదురైంది. సింధ్‌లో వార్తాపత్రికల్లో బాబాగురించి వ్యతిరేకంగా వ్రాశారు. పికెటింగ్ జరిగింది. బాబా ఉండే ఇంటికి నిప్పంటించి చంపడానికి ప్రయత్నించారు.ఎన్నిరకాలుగా వ్యతిరేకత ఎదురైనా, తనవారే పరాయివారైనా, నిందలు అవమానం అన్నిటిని ఇముడ్చుకొని సహనంతో ఎదుర్కొన్నారు.

### జ్ఞానం, మురళీ

మొదటిరోజునుండే పరమాత్మ చెప్పే జ్ఞానం, మురళీ అంటే చాలా ప్రేమ వుండేది. జ్ఞానచింతన, మననం చేయడంపట్ల మక్కువ వుండేది. 14సంవత్సరాలు తపస్సు చేశారు. ఆ సమయంలో రెండో ప్రపంచయుద్ధం జరిగింది. భారత్ పాక్‌ల విభజనజరిగింది. బ్రహ్మబాబా జీవితంలో జ్ఞానయాత్రలో మురళీయాత్ర జరిగింది. బాబాలా మురళీ మననం జ్ఞానచింతన మరి జ్ఞానచర్చలలో ప్రేమ ఉండాలి. కేవలం సేవ, సేవఅని పరుగులు పెట్టడంకాదు. జ్ఞానయోగాలపైన కూడా చాలా శ్రద్ధవుండాలి.

### పాలన, క్రమశిక్షణ

14 సం॥రాలలో 2సం॥లు సింధ్‌హైదరాబాద్ 12సం॥లు కరాచి, 14 సం॥లు వనవాసంలో ప్రపంచంతోఎలాంటిసంబంధాలు లేకుండా తపస్సు చేశారు. కాని మనం ఒక్కనిమిషం ఇంటర్‌నెట్ ఫోన్ లేకుండా వుండలేము. దాదీలకు14సం॥లు ప్రపంచంలో ఏమిజరుగుతుందో తెలియని తపస్సులో తేలియాడారు.

ప్రభుత్వాలు మారిపోయాయి. నాణాలుమారిపోయాయి.దాదీలకు ఏమీతెలియదు. దాదీలందరూ ముందు తపస్సు చేశారు. తర్వాత సేవప్రారంభించారు బాబా,మమ్మా అందరిని పాలనచేశారు. బాబా పాలనతో కన్యలు తమతమ ఇళ్లను మరిచిపోయారు.బాబాపాలనా యాత్ర 1960వరకు జరిగి చివర్లో పాలన సూక్ష్మ మవుతూ వచ్చింది.

### స్వరూపం, ధారణ

పరమాత్మచెప్పి నేర్పించినదాన్ని ముందు బ్రహ్మబాబా స్వయంగా చేసేవారు. ఇతరులకు చెప్పడం సహజం కాని బ్రహ్మబాబా ధారణా స్వరూపమై ఇతరులకు ఆదర్శమై నిలిచారు.

### ప్రాకృతిక యాత్రలు

1950లో భారతదేశం మౌంట్ ఆబూ వచ్చిన తర్వాత అక్కడచాలా చలివుండేది అందరి ఆరోగ్యాలు పాడైపోయాయి. అన్ని ప్రాకృతిక పరిస్థితుల్ని ఇముడ్చుకుని సహించుకున్నారు.ఇదికూడా ఒక యాత్ర. బ్రిజ్‌కోట్‌లో వున్నపుడు పాములుకనిపిస్తే పిల్లలు కంగారు పడేవారు.బాబా ఈ పాములు ఏం చేస్తాయి. మీరు కామ, క్రోధ, లోభాలతో యుద్ధం చేయాలి అని అన్నారు.

### బెగ్గరీపార్టు

మమ్మాబాబాతో ఎంతోపాలన తీసుకొని కూడా యజ్ఞంలో కొందరు వెళ్లిపోయారు. ఇన్ని సంవత్సరాల పాలన చేసినతరవాత కూడా వదిలివెళ్ళిపోతే వారిని ఏమనుకోవాలి ధనం సంపదలన్నీ కరిగిపోయాయి. ఈ కార్యం శివబాబాదనే నిశ్చయబుద్ధి, ఆయనే నడిపిస్తున్నారనే నమ్మకం బ్రహ్మబాబాకు అచంచలంగావుండేది.

### సేవా విస్తారం

రాత్రిపగలు సేవలను ఎలావృద్ధి చేయాలనిరకరకాల ఉపాయాలు ఆలోచించేవారు.మనకు సేవ గురించి అలాంటి ఉత్సాహమే ఉండాలి. సేవల విస్తారం చేశారు ఇదికూడా ఒకయాత్ర.

### సేవలో విఘ్నాలు

పూర్వం బ్రహ్మకుమారీలను చూస్తేనే తలుపులుమూసేసుకునే వారు. సేవలు ప్రదర్శినీలు జరుగుతున్నప్పుడు బ్రహ్మకుమారీలకు విరుద్ధంగా ప్రచారం చేసేవారు. అప్పట్లో ఇలా ఎన్నోచోట్ల సేవల్లో విఘ్నాలెదురయ్యాయి. కాని బాబా స్థిరంగావుండేవారు.ఎంతో మంది వ్యతిరేకించినిందించే వారున్నా కాని సేవాయాత్ర ఆగలేదు.

### శారీరిక కర్మభోగం

అన్నింటికంటేపెద్దపరీక్షయోగికి అనారోగ్యంలోవస్తుంది.ఆ స్థితిలో

## నిత్యం

నిత్యం అమృతవేళ చేయాలి పరమాత్మునితో మేళా
నిత్యం చేయాలి జ్ఞానస్నానం జ్ఞానామృతపానం
నిత్యం చేయాలి ఎవరికో ఒకరికి అవినాశి జ్ఞానరత్నాల దానం
నిత్యం తలంపులో చేయాలి బ్రహ్మ భోజనం తయార్
నిత్యం ఆత్మిక స్మృతిలో ఉంటే ఆత్మికదృష్టితో మాయా పరార్
నిత్యం స్వయాన్ని కర్మయోగిగా భావించి చేయాలి ప్రతికర్మను
నిత్యం అశరీరి ఆత్మనను అభ్యాసంతో మరవాలి ఈ దేహమును
నిత్యం అంతిమమంగా భావించి తీవ్రతను పెంచాలి పురుషార్థంలో
నిత్యం అవతరిత ఆత్మను అనుకుంటూ జీవించాలి సమర్థంలో
నిత్యం ఈశ్వరీయ సేవాధారినని ఉండాలి నిమిత్తంగా
నిత్యం సాగాలి జీవనం మనసా వాచా కర్మణలో ఉత్తమంగా
నిత్యం చేస్తూ జ్ఞాన మననం కొత్త కొత్త విషయాలకు ఇవ్వాలి జననం
నిత్యం చేసే సమర్థసంకల్పాలవల్ల వ్యర్థాన్ని చేయాలి ఖననం
నిత్యం రాత్రి నిదురించాలి తండ్రిఒడిలో స్వయాన్ని పరిశీలించుకుంటూ
నిత్యం ఎంతోకొంత ఎదగాలి స్వయాన్ని సమర్థంగా చేసుకుంటూ

- బి.కె. వేణుగోపాల్, నంద్యాల, కర్నూల్.

అలజడిఅయ్యేవారు జ్ఞానయోగాల్లో పక్కాగాలేనట్లే. బాబాక్కూడా అనారోగ్యం వచ్చినాకాని ఎప్పడూ ముఖంలో అది కనిపించలేదు. శారీరిక కర్మభోగం అనారోగ్యాన్ని కూడా చాలా సంతోషంతో నవ్వుతూ సమాప్తంచేసుకున్నారు.

### ఆబూలో సాధన, తపస్య

బ్రహ్మాబాబా తపస్వీ. యధార్థ సాధనఅంటే శక్తిశాలిస్మృతి.మనసు బుద్ధితో పరమాత్మఒక్కడితోనే సంబంధంవుండాలి. బాబాసదా ఆంతరిక సాధన తపస్సులోనే వుండేవారు మౌనంఅంటే అశరీరి స్థితియనే తపస్య.

### అచంచలము, స్థిరమైన స్థితి

ఏంజరిగినా కాని బాబా స్థితి ఎప్పడూ అలజడి అయ్యేదికాదు. స్థితిశ్రేష్ఠంగా వున్నవారే ఈ మహా యజ్ఞంలో అందరికంటే ముందు వుంటారు. ఎలాంటి పరిస్థితుల్లో కూడా మనసునుస్థిరంగావుంచు కున్నారు.బుద్ధి సదా పరమాత్మతోనే అచంచలముగా,స్థిరంగావున్నారు.

### నిరాకారి,నిర్వికారి,నిరహంకారిస్మృతి

బాబా అంతిమంలో నిరాకారి స్థితి,నిరహంకారి నిర్వికారిస్థితిలో వుండేవారు. ఇది బాబా ఆంతరిక తపస్య.ప్రతిఆజ్ఞ శివబాబానే ఇస్తు న్నారనిముందుకు నడిచేవారు.

### సమూహంలో సమతుల్యత

ఎవరి సంస్కారాలు వారివి ఆలోచనలు, అభిరుచులు, స్వభావాలు అన్నీ వేర్వేరు కాని అందరిని కలుపుకుని ముందుకు నడిపించడం చిన్న విషయమా? అందర్నీ పాలన చేయడం అందర్నీ ఒకే సూత్రంలో బంధించడానికి ఎంత శక్తికావాలి? పాలనచేసే సంస్కారాలు దాదీలు బ్రహ్మాబాబా నుండే నేర్చుకున్నారు.

### నష్టోమోహ

విశ్వకిషోర్‌భావు హాస్పిటల్లో ఉన్నప్పడు బ్రహ్మాబాబా రాత్రంతా యోగంలో కూర్చున్నారు. రాత్రి10 గం॥ల నుండి 4గం॥వరకు కూడా బాబా ఎప్పడూచూసినా యోగం లోనే కూర్చున్నారు. అక్కయ్యలు బాబాను అడిగితే అబ్బాయికి 'సకాశ్' ఇస్తున్నానని చెప్పారు. మరుసటిరోజు మధ్యాహ్నం ఒంటి గంటకు విశ్వకిషక్షర్‌భావు శరీరం వదిలిపెట్టారు. బాబా ఆ ఆత్మపాత్ర అయిపోయిందని పుల్‌స్టాప్ పెట్టేశారు. మళ్ళీఎప్పడు ఎలాంటి వర్ణనచేయలేదు. విశ్వకిషోర్‌భావు శరీరాన్ని ఆబూ తీసుకురావాలా? అని అడిగితే వద్దనిచెప్పి బాబా 'నష్టోమోహ' అయిపోయారు.

### స్మృతి స్వరూపం

బ్రహ్మనుండి సంపూర్ణ బ్రహ్మాగా అయ్యే యాత్ర అంతిమయాత్ర స్మృతి స్వరూపం. స్మృతిచేసే ప్రయ త్నంలోకాదు నిరంతరం ఆ స్వరూపంలోవుండేవారు. నేను ఆత్మను, పరమాత్మ సంతానాన్ని అనేస్మృతిస్వరూపస్థితిలోవున్నారు.■



# బ్రహ్మాబాబా స్థిరమైనస్థితి

● రాజయోగిని జానకి దాదీజీ.

బ్రహ్మబాబాలోఎన్నోవిశేషతలు వున్నందున అందరికీ ఆకర్షణకలిగేది. బాబా ముందుకు ఎవర వచ్చినాకాని బాబా తన వాడనే భావన అందరికి కలిగేది. దైహిక సంబంధంలోనే సోదరీ, సోదరులంటారుమీరు. కాని మన స్ఫూర్తిగా బ్రహ్మబాబానుప్రతివారు నావాడని అనుకునేవిధంగా వుండేది బ్రహ్మబాబా వ్యక్తిత్వం.

లౌకిక జీవితంలో కూడా బాబా నాకు చిన్నప్పటినుండి తెలుసు. బాబా వజ్రాలవ్యాపారం చేసేవారు, జ్ఞానానికి ముందుకూడా బాబా జీవితం ఎంతో భిన్నంగా వుండేది. అందువలన బాబాను కలిసినా చూసినా నా తండ్రిఅనే భావన, ప్రేమ కలిగేది. బాబా చాలా భక్తి చేసేవారు కాని అందరి ముందు షోచేసేవారు కాదు. సత్యమైన భక్తితోపాటు వ్యాపారంలో కూడా చాలా సత్యతతో వుండేవారు. తనవద్ద పనిచేసేవారిని బాబా ఎప్పుడూ నౌకర్లుగా అనుకునే వారుకాదు. వారికి కూడా తమ వారనే భావన కలిగించేవారు. అందరికీ బాబాపైన బాబాచేసే వ్యాపారంపైన విశ్వాసం వుండేది.

బాబా పరమాత్మ గురించి ఎప్పడూ ఆలోచిస్తూ అన్వేషించే వారు.చాలాసంలగ్నతతో భగవ



ద్గీతనుచదివేవారు.మొదటినుండి ఏవిషయంలోనైనా లోతుల్లోకి వెళ్ళేవారు. గీతలో 'ఓం' అర్థంలో నిమగ్నమవ్వమని వ్రాయబడి వుంది. బాబా 'ఓం' ఉచ్ఛరిస్తూనే అర్థసహితమైనస్థితిలోకి వెళ్ళేవారు. బాబా బనారస్ వెళ్ళి సైలెన్స్‌లో కూర్చునేవారు భగవంతుడు ఎవరు? ఎలావుంటారు. ఎవర్ని గుర్తుచేయాలని బాబాకు ప్రశ్నలు వచ్చేవి.

మన్మనాభవ!అంటే మనసును ఎవరిపై సంలగ్నం చేయాలి? శ్రీకృష్ణుడిపైనా?నిరాకారుడిపైనా? దేహ సహితంగా దేహసంబంధాలకుఅతీతమై నన్ను గుర్తు చేయండి, మిత్ర సంబంధీకులను బుద్ధితో మరచిపొమ్మని గీతలో వ్రాసివుంది. ఇది కలియుగం, అధర్మం వినాశనమై సత్యధర్మ స్థాపన జరగాలి ఇదంతా ఏమిటి?



మనసామహాదానంతో సంకల్పసిద్ధిని పొందే
మాస్టర్ సర్వశక్తివాన్ భవ !



ఈవిధంగా ఈవిషయాలన్నింటి పైన బాబా ఆలోచనలు నడిచేవి

బనారస్‌లో బ్రహ్మాబాబాకు సాక్షాత్కారం జరిగింది. ఒకవైపు వినాశన సాక్షాత్కారం మొత్తం ప్రపంచంలోప్రాకృతిక ఆపదలు, బాంబులు,గృహయుద్ధాలు మరోవైపు విష్ణుసాక్షాత్కారం జరిగాయి. క్రొత్త ప్రపంచాన్ని చూశారు. దానికంటే ముందే అలా తయారవ్వా లనే ఆలోచన వచ్చింది.

ఏ క్షణం సాక్షాత్కారమైందో అప్పటినుండి ఈ సాక్షాత్కారాలు ఎవరు చేయిస్తున్నారన్న ప్రశ్న మొదలైంది. పైవాడుఏం చేయాలని ఆజ్ఞ ఇస్తున్నాడు. కాశీనుండి వ్యాపారంలోని భాగస్వామికి ఇక నుండి ఈ వ్యాపారం నీవే సంభాలించుకోమని ఉత్తరం వ్రాశాడు.

సింధ్ హైదరాబాద్ తిరిగివచ్చిన తరువాత బాబాను ఎవరు చూసినా లైట్, మైట్ స్వరూపంలో కనిపించేవారు. బాబా జ్ఞాన యజ్ఞాన్ని తయారు చేయగా ఆయన ధర్మపత్ని జశోదకు నాభర్త అనే భావన మారిపోయింది. భారతీయ సాంప్రదాయాన్ననుసరించి ఆమెలో పతివ్రతా సంస్కారాలు చాలా ఉండేవి. బాబా అంటే ఆమెకు చాలా గౌరవం బాబా 'ఓం' శబ్దం ఉచ్ఛరించినప్పుడు అందరూ శాంతంగా కూర్చునేవారుగంటలతరబడిసైలెన్స్‌లోఉండి మా అందరికి ఎంతో శాంతస్థితి అనుభవంఅయ్యేది.ఆసమయంలో మాతలు కన్యలపై బంధనలు వుండేవి. ఎప్పుడూ బయటికి రానివారు, గురువుల సత్సంగంలోనికివెళ్ళే అనుమతిలేనివారు బాబా దగ్గరకు వచ్చినప్పుడు బాబాలోని ప్రేమ,సత్యత అందరినిఆకర్షించేది.

బ్రహ్మాబాబా 60సం॥ వయసులో శివపరమాత్మ ఆయనలో ప్రవేశించారు. ఆయన 93వ సం॥లో అవ్యక్తమయ్యారు కాని ముఖంలో ఎలాంటి మార్పులేదు. బాబా ముఖవర్చస్సు అలానేవుంది. బాబా ముందుకు ఎప్పుడు ఎవరు వెళ్ళినా సర్వసంబంధాలు అనుభవం కలిగేది. బాబా మీరు నావారేకాని మానవాత్మలందరికి తండ్రియైన శివపరమాత్మనుగుర్తు చెయ్యండని చెప్పేవారు.

బాబాఅందరికిపవిత్రంగా శ్రేష్టం మరియు శాంతంగా తయారు చేసుకునే శిక్షణ ఇచ్చేవారు. దీనితో జ్ఞాన సహితంగా సత్యమైన భావన ఏర్పడి అచంచలమైన విశ్వాసం కలిగేది. ఎలాంటి పరిస్థితులు వ్యతిరేకత వచ్చినా కాని భావన ఏర్పడి స్థిరంగా ఉండేవారు. ఏ పరిస్థితిలోనైనా నవ్వుతూ ఇది కొత్తపరిస్థితి కాదు, ఇందులో ఎవరి దోషంలేదు అనేవారు. బాబా స్థిరమైన స్థితిని చూసిన మా మనసులు కూడా అలజడి అయ్యేవి కావు. బాబా సత్యంగా సింపుల్‌గా ఉండేవారు. జ్ఞానం చాలాస్పష్టంగా ఎలాంటి సందేహాలు ప్రశ్నలు రాకుండా చెప్పేవారు. సత్యమైన భావన అచంచలమైన విశ్వాసం నిశ్చయబుద్ధితో బ్రహ్మాబాబా విజయం సాధించారు. ■



*ఈ విశ్వనాటకం ఎంత చక్కగా తయారై ఉందంటే అందులో ఏ విధమైనమార్పులకు అవకాశమే లేదు. ఈ విశ్వనాటకరంగంలో ఒకదాని తర్వాత మరొకటిగా వచ్చే పరిస్థితుల వెనుక ఒక గుహ్యమైన కారణం, ప్రాముఖ్యత ఉంటుంది. కనుక, ఇది ఇలా కాక మరోలా జరిగి ఉండాలి అని అనుకోవడం వ్యర్థం. ఇలా ఆలోచించడం సమయాన్నివ్యర్థం చేసుకోవడమే. మన కర్మల అనుసారంగా ఏదైనా జరిగితే జరిగిందో అదే జరుగుతుంది. పూర్వనిశ్చితమైనదే జరగబోతుంది. విశ్వ యోజనలో మార్పుల గురించి మాట్లాడే బదులుగా మనిషి తన స్వ ఉన్నతిలో మునిగిపోవాలి. తద్వారా అతని భవిష్యత్తు చక్కబడి భయాందోళనల నుండి విముక్తి పొంది ఒక స్థిరమైన స్థితిని పొంది అధైర్యతనుండి దూరమవుతాడు.*

**– రాజయోగిని జానకీ దాదీజీ.**

అంతరంగం శీర్షిక

# ప్రయోగాత్మకం

● బి. కె. సూర్యప్రసాద్,హుడాకాలని, హైదరాబాద్.

ప్రయోగాత్మకం అనేపదం ప్రయోగానికి సంబంధించినది. ప్రయోగమనగా ఒక కొత్త విధానాన్ని ప్రయత్నించడం. ఆ ప్రయత్నంలోనే కర్త,కర్మ,క్రియల కూడిక ఉంటుంది. అనగా ఆ కొత్త ప్రయత్నంచేసే విధానాలను దానివల్లజరిగే పరిణామాలను క్రోడీకరించి నిర్ధారించుకోవడమే ఆ ప్రయోగ లక్ష్యం. ఉదాహరణకు కరోనా వ్యాధిని వ్యాపించకుండా అరికట్టేందుకు విజ్ఞానవేత్తలు రకరకాల ప్రయోగాలు చేసి ప్రయోగాత్మకంగా నిరూపించి సరైన మందును మోతాదును నిర్ణయించిన తరువాతే ప్రజలకు టీకాలను వేసిన సంగతి మనందరికి తెలుసు.

ఏదైనా కొత్తవిధానాన్ని ప్రవేశపెట్టేముందు విజయావకాశాలను పర్యవేక్షించడానికి చేసేప్రయత్నాన్ని ప్రయోగాత్మకంగా చేయడం అంటారు. ఈ మధ్యనే వృద్ధులు, వికలాంగులు ఎన్నికల కేంద్రానికి రాకుండా ఇంటిలోనే ఉండి ఓటు వేయాలని భావించి ప్రయోగాత్మకంగా ఒక మొబైల్ ఫోనుయాప్ ఎన్నికల విభాగంవారు ప్రవేశపెట్టారు. దీనితో వృద్ధులు, వికలాంగులతో పాటు మిగిలిన వారు కూడా ఇంటినుంచే తమ అభ్యర్థిని ఎన్నుకొనే వీలుకలిగింది.

ప్రయోగాలతోనే మానవ ప్రగతి సాధ్యమవుతుంది. వైజ్ఞానికులు తమ తమ ప్రయోగాలతో కొత్తకొత్తసాధనాలను, సౌకర్యాలను కనిపెట్టటమే కాక ఉన్నవాటిని మెరుగుపరిచేందుకు కూడా పాటుపడుతున్నారు.ఉదాహరణకు ఒకప్పుడు రాజుల కాలంలో ఉత్తరాలను పెంపుడు పావురాల కాళ్లకు కట్టి కావలసిన వారికి పంపేవారని చరిత్ర. ఆ స్థితినుంచి నేడు సమాచారాన్ని,ఫోటోలను వున్న చోటనుండే కావలసినవారికి చరవాణి ద్వారా ఖర్చులేకుండా చేయడం ఇది ప్రయోగాత్మకంగా ప్రగతిని సాధించడమేగదా.

తమ దేశరక్షణ కోసం ప్రతి దేశంవారు రక్షణదళంతో పాటు రక్షణఆయుధాలను కూడా పెంపొందించుకోవాలి. ఆయుధాలను తయారుచేసి తర్వాత వాటి శక్తిని నిరూపించడానికి వాటిని సముద్రాలలో, ఎడారులలో ప్రయోగించడాన్ని మనం చూస్తున్నాము. దేశశక్తి సామర్థ్యాలను ప్రపంచానికి తెలియచేసేందుకు అంతరిక్షనౌకలను కూడా ప్రయోగాత్మకంగా ప్రయోగిస్తున్నారు. ఈ ప్రయోగాత్మకతతోనే మన రవాణా సౌకర్యాలు ప్రయాణ సాధనాలు దినదినాభివృద్ధి చెందుతున్నాయనటంలో సందేహంలేదు.

అన్ని జీవరాశులలో మానవ జన్మ ఉత్కృష్టమైనది అని భగవద్గీతలో చెప్పబడింది. మానవుడు నిత్యాన్వేషి. తన మేధోశక్తితో కొత్త కొత్త విషయాలను అన్వేషించి వాటితో ప్రయోగాలు చేస్తూ ఆయా రంగాలలో పురోగతిని సాధిస్తూ వుంటాడు. సుఖ సంతోషాలతో జీవించడానికి ప్రయత్నిస్తుంటాడు.

కొందరు ఆధ్యాత్మికచింతన కలిగిన జిజ్ఞాసువులు తమ సుఖ సంతోషాలకు కారకుడైన భగవంతునికొరకు అన్వేషిస్తుంటే మరికొందరు కనిపించని భగవంతునే కాక తమ పూర్వీకులు, ఆధ్యులైన లక్ష్మీనారాయణులను భగవంతునిగా భావిస్తారు.

ఆరంభంలో జిజ్ఞాసువులు అందరూ భగవంతుడు మన అందరి తండ్రియైన పరంపిత పరమాత్మ శివుడొక్కడే అని త్రికరణశుద్ధిగా నమ్మి పూజిస్తారు. కాలం గడిచేకొద్దీ తమలోని దైవీ గుణాలు తరిగి లక్ష్మీనారాయణుల జంట స్వరూపమైన విష్ణువు కూడా భగవంతుడే అని పరస్పరం తమ దేవుళ్ల గొప్పతనం గురించి

## బ్రహ్మాబాబా

ఆదర్శకర్మలు పవిత్రవాక్కులు ఆత్మిక ప్రసన్న వదనంతో
ఈశ్వరీయశక్తితో సమాజాన్ని ఉత్తేజపరచిన ఆదిదేవ బ్రహ్మావు
సదా సహాయోగి తపస్వీ సేవ సింహాసనంపై కూర్చొని ఒక్కొక్క కర్మేంద్రియాన్ని
శ్రీమతం అనుసారంగా నడిపించి ప్రతి నిమిషాన్ని
ఉత్సవంగా మార్చుకున్న భగీరథ బ్రహ్మాబాబాకు వందనాలు
గుణమూర్తి సౌమిత్రులు, దివ్యబుద్ధి సంపన్నులు పవిత్రతా సాగరునితో కలిసి
ఏకాంతంలోని ఆనందాన్ని ఆస్వాదిస్తూ అలౌకిక జన్మార్జునలకు
మార్గ దర్శకుడయ్యావు
బాధలతో బంధుత్వం కన్నీటితో స్నేహం మనసుతో నిరుపేదలైన మానవాత్మలకు
పరమాత్మ ప్రేమను రుచిచూపి ప్రేమశక్తిని స్నేహశక్తిని నింపావు
నశ్వర కర్మేంద్రియాలతో స్నేహంచేసి తప్పటడుగులువేసి
ధైర్యం కోల్పోయిన శక్తిహీనమైనవారికి తల్లి తండ్రివై
పాలనచేసి జీవన విధానాన్ని పరివర్తన చేసావు
ఒకే భగవంతుడు ఒకే పరివారం ఒకే ధర్మం ఒకే ప్రపంచం ఒకే భాష
సత్యయుగీ అద్వైతస్థితి
పరమాత్మ దివ్య సంస్కృతి సంస్కారాలను నేర్పిన విశ్వమహారాజునీవు
అలుపెరుగని జీవన గమనంలో ఎన్నెన్నో విఘ్నాలొచ్చినా నిర్విఘ్నంగా
రుద్రజ్ఞానయజ్ఞాన్ని ముందుకు నడిపించిన మహనీయుడవు
ఆత్మికవత్సలలో ఒకేవిధమైన సంకల్పాల ఐకమత్యమును నేర్పి
విశ్వప్రపంచానికి ప్రాణంపోసావు
ఆదిసనాతన దేవీ దేవతాధర్మ స్థాపనకై నిర్వికారి నిరహంకారి నిరాకారివై
భావితరాలకు స్ఫూర్తిదాయకంగా నిలిచిన బ్రహ్మాబాబాకు వందనాలు

- బి.కె. ఆండాళ్, చీరాల, ప్రకాశం.

వాదులాడుకుంటూ ఎవరికి వారు తమదేవుళ్ళ గొప్పతనాన్ని ప్రయో గాత్మకంగా నిరూపించు కునేందుకు ప్రయత్నిస్తుంటారు.

అన్ని ధర్మాలవారు తమ ధర్మాల గొప్పతనాన్ని ప్రయోగాత్మకంగా నిరూపించుకునేందుకు రక రకాల ప్రయత్నాలు చేస్తుంటారు. అంతేకాక ఇతరధర్మాలవారిని తమధర్మంలోకి మార్చేందుకు ఎన్నోరకాల ప్రలోభాలతో ఆకర్షి స్తుంటారు.పలుధర్మాలతో తికమక పడి బలహీన మనస్కులైన కొంతమంది ప్రలోభాలకులోబడి వారి ధర్మాలను మార్చుకుంటారు.

అంతేకాక అన్ని ధర్మాలలో ఉప శాఖలు ఏర్పడి ఆ ఉపశాఖలలో కూడా భిన్న భిన్న పద్ధతులను ఆచరించేవారి సమూహాలు మొదలయ్యాయి. వీటన్నిటినీ అర్థం చేసుకునే తీరిక ఓపికలేని నేటి జనం అసలు దేవుడున్నాడా? వుంటేఎవరు? ఎక్కడఉంటారు? ఉంటే ఈ దుస్థితి ఎందుకు వచ్చిందిఅనే ప్రశ్నలను సంధిస్తు న్నారు. ప్రతి మతంవారు తమ మతానుసారంగా మాటలు చెప్పి వారి మతోన్నతికోసం పాటుపడు తున్నారేతప్ప అందరికీ ఆమోదకర మైన సమాధానాలు ఇవ్వలేక పోతున్నారు.

కాలం ఎవరికోసం ఆగదు. సదా ముందుకు సాగిపోతూనే ఉంటుంది. నేటికి ఎంతమంది దేవీదేవతలఆలయాలు లెక్కపెట్ట లేము. మానవరూపాలకే కాక చెట్టు పుట్టలను కూడా భగవత్ స్వరూపాలుగా భావించి పూజలు చేస్తున్నారు. కానీ వారికి కావల సిన శాంతి సంతోషాలు దొరకక వాటికోసం అలమటిస్తున్నారు.

ఈ దుస్థితిని చూసి జాలిపడి భగవంతుడే స్వయంగా ఈ భూమిపై అవతరించి తానెవరో, ఎక్కడవుంటారో, వారికి మనకు గల సంబంధం ఏమిటో తెలియ చేస్తున్నారు. ఆ తండ్రిని గుర్తించి వారు చెప్పినవిధంగా నడుస్తూ బ్రహ్మాకుమారి కుమారులు సుఖ సంతోషాలతో ఆనందంతో ఉన్నారు. మీరు కూడా ప్రయోగాత్మకంగా ఆచరించేందుకు వారి సేవా కేంద్రాలకువెళ్ళి తెలుసుకోండి.■



# ఎదుర్కొనేశక్తి



● బి.కె. క్రిష్ణ, మొండామార్కెట్, సికింద్రాబాద్.

ఎంత చెట్టుకు అంతగాలి అన్నట్లు ఈ ప్రపంచంలో మానవులకే కాదు ప్రతి జీవరాశికి సమస్యలు వస్తూనే వుంటాయి.

ఒక విత్తనాన్ని భూమిలో వేసినపుడు ఆ గింజను పురుగులు తినడానికి ప్రయత్నం చేస్తాయి. ఆ విత్తనం మొలకెత్తగానే పక్షులు తినే ప్రయత్నం చేస్తాయి, కొద్దిగా పెద్దది అవగానే జంతువులు తినే ప్రయత్నం చేస్తాయి. ఎప్పుడైతే ఆ చిన్నవిత్తనం ఈ సమస్యలన్నింటిని ఎదుర్కొని ఒక పెద్దవృక్షంలా తయారవుతుందో అపుడు సమస్యలుగా మారిన ఆ పురుగులు, పక్షులు,జంతువులు ఆ వృక్షం క్రిందనే తలదాచుకుంటాయి.

సమస్యలు రావద్దంటే అది కానిపని. చిన్నవి పెద్దవి వస్తూనే వుంటాయి.కాని వాటికి భయపడకుండా ఎదుర్కొనే శక్తిని మనం సంపాదించుకోవాలి. మనిషికి శారీరికశక్తులు ఎంత అవసరమో ఆంతరిక శక్తులూ అంతే అవసరం. ఆత్మిక శక్తులలో ఒకటైన ఎదుర్కొనేశక్తిని మనం రాజయోగ మెడిటేషన్ ద్వారా మనం పొందగలం. దానితో జీవితంలో ఎలాంటి ఒడిదొడుకులు వచ్చినాకాని వాటిని సమర్థవంతంగా దాటగలుగుతాము.

కొన్నిచోట్లమనం చూస్తుంటాము వ్యాపారస్తులు ఒకటి కొంటే ఒకటి ఫ్రీ, రెండుకొంటే నాలుగుఫ్రీ అనే ప్రకటనలు చేస్తుంటారు. వ్యాపారంలో నష్టంవచ్చినపుడుకాని,సేల్ పెంచుకోవడానికి, పాతస్టాక్ అమ్మడానికి ఇలాంటి ఆఫర్లతో లాభాన్ని పొందుతారు. ఇందులో సమస్యకు సమాధానంతోపాటు లాభం కూడా లభిస్తుంది. ఒకవేళ సమస్య వచ్చిందని భయపడితే నష్టంతోపాటు మానసిక క్షోభకు గురికావలివస్తుంది.

అదేవిధంగా జీవితంలో కూడా సమస్యలు వచ్చినపుడు ఆలోచనా విధానాన్ని మార్చుకోవాలి. పరిస్థితి వచ్చిందని కృంగిపోవద్దు, పరిష్కరించే మార్గాన్ని ఆలోచించాలి. మనం రాజయోగ సాధనతో ఆలోచనావిధానం మార్చుకొని శుభభావన చేసినపుడు పరిష్కారం లభిస్తుంది. ఇలాంటి విషయాల్లో ఒకవేళమనంమంచి ఫలితాన్నిపొందితే ఆ సంతోషకరమైన విజయాన్ని జీవితంలో ఎప్పటికీ మర్చిపోలేము మెల్ల మెల్లగా మనలో ధైర్యం వస్తుంది. అపుడు ఇతరులకు మన అనుభవం ఉపయోగపడుతుంది.

జీవితం ఒక పడవలాంటిది ఈ కలియుగమనే మహా సముద్రంలో సమస్యలనే అలలకు భయపడకుండా వాటితో ఆడుకోవడం నేర్చుకోవాలి. దీనికై రాజయోగసాధన ఎంతో ఉపయోగపడుతుంది. సాధనచేస్తూ వుంటే పరిస్థితులు ఆటవస్తువులుగా మారిపోయి చూసేవారికి కూడా ఒక ఉదాహరణగా అవుతాము. రాజయోగమెడిటేషన్ ఆత్మిక శక్తులను మేల్కొలుపుతుంది.

భక్తిలో భగవంతున్ని నావికుడు అంటాము అంటే ఈ కలియుగ భవసాగరాన్ని దాటించేవాడు అని అర్థం. ఇపుడు పరమాత్మఆ కర్తవ్యాన్నే చేస్తున్నాడు.

ప్రతి మానవాత్మలో ఆత్మిక శక్తులను నింపుతున్నాడు. వాటిని రాజయోగంతో మేల్కొలిపి జీవితాన్ని పరివర్తన చేసుకొని సుఖశాంతులను అనుభవం చేసుకోవాలి.■



నిరాకారిస్థితియొక్క సాధనద్వారా నేను అనేదానిని తొలగించే
నిరహంకారి భవ !





# కర్మలఖాతా

●బి.కె. రాజయోగి ఆత్మప్రకాష్ భాయ్‌జీ, మౌంట్‌ఆబూ.

మనిషి కర్మలు చేసేందుకు స్వతంత్రుడే కాని ఫలితాన్ని అనుభవించడంలో కాదు. మనిషి కర్మచేసి మరచిపోతాడు కాని సమయం వచ్చినపుడు తప్పక ఫలితాన్నిస్తుంది. మనిషికి గుర్తుండదు కాని ప్రకృతి గుర్తుంచుకుంటుంది. ఎంతగొప్పవ్యక్తియైనా కర్మఫలితాన్ని అనుభవించక తప్పదు. ‘చేసుకున్న వారికి చేసుకున్నంత మహాదేవ’ అనేది నిర్వివాద సత్యం. కాని ఎప్పుడనేది తెలియదు. కొన్ని కర్మలకుఫలితం వెంటనేలభిస్తుంది. నిప్పులో చెయ్యిపెట్టిన వెంటనే కాలుతుంది. కోపగించిన వెంటనే అశాంతి కలుగుతుంది. పనికి వెళ్లినచో జీతంలభిస్తుంది. కాని అన్ని కర్మలూ అలా జరగవు. కొన్నిటికి ఫలితం ఆలస్యంగా లభిస్తుంది.

**ఎవరినీ దోషిని చేయకండి**

శృంగేరిపురంలో శ్రీరాముడు, జనకసుత శ్రీసీతాదేవి అశోక వృక్షంక్రింద ఆకులపడకపై నిద్రిస్తున్నారు. వారిని ఈ స్థితిలోచూసిన నిషాదరాజు దుఃఖపడతాడు. అపుడు లక్ష్మణుడు వారికి జ్ఞానాన్ని ఉపదేశిస్తూ ఎవరూ ఎవరికీ సుఖాన్ని లేక దుఃఖాన్నివ్వరు. అందరూ తమకర్మఫలాన్ని అనుభవిస్తారు. దుఃఖాన్నిచ్చేవారు మధ్య వర్తులు మాత్రమే, ఎవరైనా మనను బాధిస్తున్నపుడు ఇది మన కర్మల ఫలితమే. మనం మనసులో ప్రతీకారం తీర్చుకునే భావనలురాకుండా మనం మాటి మాటికీ కర్మలఖాతాను గుర్తుచేసుకోవాలని చెప్పాడు.

**కర్తను కర్మ వెంటాడుతుంది**

తాజాపాలు వెంటనేపాడుకావు. కాని అలానే ఉంచితే విషమవుతాయి. అలానే పాపకర్మలు వెంటనే ఫలితాన్నివ్వవు కర్మఫలం పండేందుకు సమయం పడుతుంది. సమయం వచ్చినపుడు దాని ఫలితం లభిస్తుంది. మన తల్లి తండ్రులకు మనం సుఖశాంతిని ఇవ్వనపుడు వృద్ధాప్యంలో మన పిల్లలు మనకు ఎలా ఇస్తారు? అనగా సంవత్సరాలక్రితం చేసిన కర్మల ఫలితం దొరికిట్లేకదా!

జొన్నలు,సజ్జలు 90 రోజులలో, గోధుమలు 120రోజులలో మరి మామిడి 5సంవత్సరాల తర్వాత ఫలితాన్నిస్తాయి. మనం రోజంతటిలో 90 కర్మలుచేస్తే 70 వరకే ఫలితం లభిస్తుంది. జమఅయిన గతకర్మల ఫలితం ఆరోజు లభించింది. వేటి ఫలితమైతే ఈ జన్మలో లభించనిచో మరు జన్మలో పొందుతాం.

పాపకర్మలు ఏకాంతంలో చేసినా, అడవిలో, గుహలలో, సముద్రంలోపల చేసినప్పటికీ బూడిదతో కప్పబడిన అగ్నిలా ఉంటాయి. అవి పైకిలేచి చెలరేగి కర్తనుకాలుస్తూ అతని వెన్నంటి వస్తాయి. చేసిన కర్మపక్వానికి వచ్చినచో మనం ఆ కర్మఫలాన్ని రుచిచూడవలసి వస్తుంది. దీన్నే కర్మ పరిపక్వత అనికూడా అంటారు. మామిడిచెట్టుపై ఆవగింజలంత పిందెలు ఎన్నో వస్తాయి, అవేమీ ఆకర్షణ కలిగించవు కాని కాయలు పెద్దవైనపుడు మన మనసును ఆకర్షిస్తాయి. కర్మకూడా పక్వమైనపుడు తన మంచి లేక చెడురుచిని మనకు అనుభవం చేయిస్తాయి.

**కర్మఫలంలో మార్పు**

మనం ఎలాంటి కర్మచేశామో అలాంటి ఫలితమే లభించాలనేమీ లేదు. కర్మచేయడం ఫలితం పక్వమయ్యే మధ్య సమయంలో ఎన్నోమార్పులుజరుగుతుంటాయి. అవి మన మనసు, వాక్కు కర్మలపై ఆధారపడి ఉంటాయి. బ్యాంకులో 5000రూ॥ జమచేసినచో 5 సంవత్సరాల తర్వాత కొంతరెట్టింపై వస్తాయి. కాని ఈ మధ్యవున్న సమయంలో మనం అవసరమైతే 5వేలరూ॥అప్పకూడాతీసుకోవచ్చు లేక దానినిపూర్తిగాతీసేసుకోవచ్చు.

ఇదేవిధంగా పురుషార్థంలో కూడా మనం పూర్వంచేసిన కర్మ ఫలం ఎదుటికివచ్చే సమయంలో దానివలన లభించబోయే సుఖం లేక దుఃఖాన్ని తగ్గించడం పెంచడం లేక మార్పు ఎలా జరుగుతుందనేది అర్థం చేసుకోవడం

అవసరం. మనం ఒకపుణ్యకార్యం చేశాం దీనిఫలితం 5సంవత్సరాల తర్వాత లభించాలి కాని మన పుణ్యకర్మ ఫలితంగా మనకు అహంకారం వచ్చేంత మహిమ చేయబడ్డాం, దీని వలన ఆ పుణ్య కర్మ బీజం యొక్క అంకురం చాలా బలహీనమైంది. 5 సంవత్సరాల తర్వాత ఎన్నోరెట్లుగా లభించవలసిన పుణ్యఫలానికి బదులు కేవలం చిన్న పర్సు లభించింది.

మరొక ఉదాహరణ : మనం ఒక పాపకర్మ చేశాం దీని ఫలితం కూడా 5 సంవత్సరాల తర్వాత భయంకరమైన రూపంలో లభించాలి కాని మనం పాపకర్మ చేసినంతనే ఎంతో పశ్చాత్తాపంలో మునిగి ప్రాయశ్చిత్తరూపంలో మంచి కర్మలు చేయడం వలన ఫలితంగా పాపకర్మల అంకురం చాలా బలహీనమైపోయింది. 5 సంవత్సరాల తర్వాత ఫలితమైతే లభించింది కాని శూలంలాంటిది ముల్లులా లభించింది.

**సాక్షీ భావంతో కర్మఫలాన్ని తొలగించుకోవాలి**

కర్మఫలం లభించే మధ్యలో హెచ్చుతగ్గులు జరిగాయి కాని కర్మ ఫలం లభించాక మన వ్యవహారం ఎలా ఉంటుందనే దానికి కూడా చాలా మహత్వముంది. కర్మఫలం ఎదుటికివచ్చినపుడు మనం దాని నుండి లభించే సుఖదుఃఖాలలో మనసును సంలగ్నం చేసినచో అది తిరిగివచ్చే అవకాశం ఏర్పడు తుంది. కర్మఫలంగా సుఖం లభించినచో మనం ఆ మత్తులో మునిగిపోయి ఇహలోకం, పర లోకం కర్తవ్యం అకర్తవ్యం అన్నీ మరచిపోయిన వారమవుతాము. మానవతా హద్దు కూడా దాటి పోతాము.

ఆచారవ్యవహారాలు తమో గుణంలోకి వచ్చాయి. దుఃఖం కలిగి నిరాశతో పిచ్చివాళ్ళమ య్యాము దాన్ని తొలగించుకు నేందుకు ఆసురీ అవగుణాలను తోడుచేసుకోసాగాము. మన కర్మల ఫలానికి ఇతరులను దోషులుగాచేసి కొత్త శత్రుత్వాలు పెంచకోసాగాము. అహంకారాన్ని ప్రదర్శిస్తూ ఉంటే కర్మఫలం వైపు తిరిగి అలాంటి ఆసక్తి బంధనానికి మూలమవుతుంది. అందువలన అలాంటి దానికన్నా ఎక్కువ కఠిన మైన కర్మబంధన ఏర్పడుతుంది.

ఉదా: ఒక అతిథి వచ్చినపుడు ఒకవేళ మనం వారిపై మనసులో భావన ఏర్పరచుకుంటే వారు మరల వస్తారు, ఉదాసీనంగా ఉంటే వచ్చేందుకు జంకుతారు, అందువలన పరమాత్మ తండ్రి. నింద-స్తుతి, దుఃఖం-సుఖం అన్నిటిలో మనసు అచంచలంగా స్థిరంగాఉండాలి అంటారు. నిందా స్తుతి ఏదైనా అదిపూర్వకర్మ ఫలం కాని ఇపుడు మనసును అందులోచిక్కుకునేలా చేసుకొని కర్మబంధన యొక్క బంధనాలను కఠినంగా చేసుకోకండి.

సుఖ దుఃఖాలు ఏదివచ్చినా దాన్ని రానివ్వండి సాక్షిగా ఉండి చూడండి.■

**'జ్ఞానామృతం' పాఠకులకు మనవి సంప్రదింపులకై నూతన మొబైల్.నెం.9676801010**

**అంతరంగం శీర్షిక**

**పాఠక మహాశయులకు విజ్ఞప్తి!**

**ఈ ప్రక్కన ఇవ్వబడిన రెండు విషయాలలో ఏదేని ఒక విషయం గురించి మూడు (3) పేజీలు మించకుండా ఒకవైపు మాత్రమే విషయాన్ని అర్థవంతంగా గ్రహించి, జ్ఞానయుక్తము మరియు స్పష్టమైన అక్షరాలతో మనోరంజకంగా వ్రాసి 'అంతరంగం శీర్షిక' పేరుతో పంపగలరని కోరుతున్నాం. మీరు పంపిన వాటిలో ఆమోదయోగ్యమైన వ్యాసము ప్రచురింపబడుతుంది. కావున అందులో మీ పేరు, చిరునామా, సేవాకేంద్రం, పూర్తి వివరాలు, ఫోన్ నెంబర్‌తో సహా పంపగలరు. మీ వ్యాసాలు తిరిగి పంపబడవు.**

**వీటిపై తుది నిర్ణయం ప్రధాన సంపాదకులదేనని గమనించగలరు.**

**విషయములు**

**1. అంకితభావం**

**2. భావోద్వేగం**

**సూచన: తేదీ 01-03-2022 లోపల చేరుకొన్న వ్యాసాలు మాత్రమే స్వీకరించి, ప్రచురింపబడునని పాఠకులు గమనించగలరు.**



## బ్రహ్మ 'మా'

ఎన్నో గుణములు కలబోసిన రూపం బ్రహ్మాబాబా
అతనంటే ఎవరో కాదు మా బ్రహ్మా 'మా'
ఆ పెదవులపై దరహాసం ఆ మోముపైన గంభీరం
ఆ దృష్టిలోన దివ్యత్వం మాటలోన మాధుర్యం
మా అందరికీ ఆదర్శప్రాయం మా బ్రహ్మాబాబా
ఆ చూపులోవుంది శీతలత్వం లేదేనాడు అలసత్వం
దేహంలో వుంటూనే దేహానికి అతీతమై
కర్మాతీతమగుటకు ఉదాహరణమయ్యారు
ఎప్పుడూ బాబాకు కంటిపాపలా ఉండండి
మనస్ఫూర్తిగా బాబాను స్మృతిచేయండి
రోజూ నేను ఆత్మ అనే స్మృతి తిలకం పెట్టుకోండి
మాయకు వీడ్కోలు ఇచ్చేశామని గుర్తుంచుకోండి
ఏది జరిగినా క్షణంలో 'ఫుల్‌స్టాప్' పెట్టండి
మనసున మలినం వదిలి మాయజీత్ అవ్వండి
సదా బాబా ప్రేమలో లీనమై పరమాత్మ జ్ఞానం విని
పరమానందం పొందండి
భ్రమలను తొలగించే బ్రహ్మాబాబాను అనుసరించండి

**- బి.కె. శేషుకుమారి, డైమండ్‌పాయింట్, సికింద్రాబాద్.**

## త్యాగమూర్తి

ప్రియమైన బ్రహ్మాబాబాకు మా హృదయాంజలి
నీతోడు లేకుంటె మేము ఎవరు? బాబా
నిన్ను మరువలేము బ్రహ్మాబాబా
నిన్ను విడువలేము శివయ్య
జ్ఞానసూర్యుడైన శివపరమాత్మకు
రథసారథియై గీతాజ్ఞానామృత మురళిని వినిపించిన
ఆదిదేవబ్రహ్మాబాబా నమస్సుమాంజలి
తనువు, మనసు, ధనములను అర్పణచేసి
వాచ, కర్మణా, సమయం, శ్వాస, సంకల్పం
అన్నీ పరమాత్మకు అర్పించిన సర్వంశ త్యాగమూర్తి
మా బ్రహ్మాబాబా మీకు నమస్సుమాంజలి
పవిత్ర కిరీటధారివై యజ్ఞ సేవలో ముందుండి
పరమాత్మని హృదయసింహాసనం అలంకరించిన
పదమాపదం భాగ్యశాలి మా బ్రహ్మాబాబా
రాబోయే సత్యయుగపు మహారాజా
అందుకో మా హృదయపుష్పాంజలి

**- బి.కె. విజయలక్ష్మి, మోండామార్కెట్, సికింద్రాబాద్.**

## చా ణ క్య నీ తి

కామధేనుగుణా విద్యా హ్యకాలే ఫలదాయినీ
ప్రవాసే మాతృసదృశీ విద్యా గుప్తం ధనం స్మృతమ్

**విద్య అన్ని కోరికలను తీర్చునట్టి కామధేనువువంటిది. అది సర్వకాలములలోను ఫలమునిచ్చి తల్లివలె ప్రయాణ మధ్యములోను కాపాడుతుంది. అందువలన విద్య దాచుకొన్న నిధివంటిది.**



చెప్పకోండి చూద్దాం! సమాధానం: **క్యాలెండర్.**

Owner **Sist. B.K. Saroja** on behalf of Prajapita Brahma Kumaris Ishwariya Vishwa Vidyalaya, Mount Abu, Rajasthan (India)
Printed, Published and Edited by **B.K. Saroja** published from H.No.7-1-406, Opp. Monda Market, Above Central Bank, Secunderabad - 500003. Telangana (India). Phones: 040-27712444, 9676801010, E-mail: mondabk@gmail.com and printed from Premier Press, 37, Reddy Shopping Complex, Tilak Road, Abids, Hyderabad - 500 001.

























**1.షాపూర్‌నగర్(సికింద్రాబాద్):** దసరా ఉత్సవాల్లో పాల్గొన్న కార్పొరేటర్ సత్యనారాయణగారికి ఈశ్వరీయకానుకస్తూ బి.కె.సరోజబెహన్‌జీ, బి.కె.మంజులగారు తదితరులు. **2.బుచ్చిరాజుపాలెం:**జ్ఞానమార్గంలో 10సంవత్సరాలుపూర్తిచేసుకున్నవారిని సన్మానిస్తూ బి.కె.గోపాలకృష్ణగారు,బి.కె.విశాలాక్షిగారు,తదితరులు. **3.తూళ్ళూరు(అమరావతి):** జాతీయరైతు దినోత్సవంలో రైతులకు శాశ్వతయోగిక్‌వ్యవసాయం గురించి వివరిస్తూ బి.కె.భారతిగారు. **4.గొల్లప్రోలు(తూ॥గో):** జాతీయరైతుదినోత్సవంలో దీపప్రజ్వలనచేస్తూ నాగేశ్వర్‌రావుగారు(ఏడిపి),కే.రాజాగారు(ఎటిఎమ్‌పఫౌండేషన్‌మాజిచైర్మన్), పడాలకన్నబాబుగారు(స్వచ్ఛభారత్ అండ్ ఫార్మర్), డి.భాస్కర్‌రావుగారు, బి.కె.మీరగారు, బి.కె. చంద్రకళగారు. **5.వెంకటపాలెం(అమరావతి):**జాతీయరైతు దినోత్సవంలో రైతులకు శాశ్వతయోగిక్‌వ్యవసాయం గురించి వివరించిన అనంతరం బి.కె.పద్మజగారిని, బి.కె.శిరీషగారిని, బి.కె.రాధగారిని, బి.కె.ఉమగారిని సన్మానిస్తున్న రైతులు. **6.వెలగపూడి(అమరావతి):**జాతీయరైతు దినోత్సవంలో రైతులను సన్మానిస్తూ బి.కె.రాధగారు, బి.కె.ఉమగారు, బి.కె.వేణిగారు, బి.కె.వింధ్యగారు,బి.కె.మావుళ్ళమ్మ **7.అమరావతి:**మండలరెవెన్యుఆఫీసర్ ఫణీంద్రగారికి ఈశ్వరీయకానుకనిస్తూ బి.కె.గీతగారు. **8.రాయచోటి(కడప):**పందిళ్ళపల్లిగ్రామంలో ఈశ్వరీయ సందేమిచ్చిన అనంతరం బి.కె.ఆరతిగారు.

POSTAL REGD. NO. H/SD/511/2018-20 RNI REGD. NO. APTEL08927/01/1/2005-TC
Date of Posting : 17th of every month
Date of Publication : 6-01-2022

1


2


3


4


5


6


7


8


**1.విజయవాడ:** సుప్రీంకోర్ట్ చీఫ్‌జస్టిస్ ఎన్.వి.రమణగారికి పుష్పగుచ్ఛాన్నిస్తూ బి.కె.శాంతబెహన్‌జీ, వేదికపై బి.కె.భారతిగారు, బి.కె.రత్నకుమారిగారు, బి.కె.పద్మజగారు,బి.కె. జయగారు తదితరులు. **2.భీమవరం:**మహాసహస్రావధాని, ప్రవచనకిరీటి డా॥గరికపాటి నర్సింహరావుగారికి ఈశ్వరీయ కానుకనిస్తూ బి.కె.రేవతిగారు, బి.కె.శ్రీనివాస్‌గారు. బి.కె.బాబురావుగారు. **3.డైమండ్‌పాయింట్ (సికింద్రాబాద్):** సిడిఎస్ జనరల్ బిపిన్‌రావత్‌గారికి శ్రద్ధాంజలి ఘటిస్తూ బి.కె.సరోజబెహన్‌జీ, బి.కె.బబితగారు వేదికపై కార్యక్రమానికి హాజరైన బ్రిగేడియర్ అభిజిత్‌చంద్ర(డిప్యూటి జి ఒ సి, స్టేషన్ కమాండర్ టిఎఎస్‌ఏ)గారు, కల్నల్ ఎ.పిలిప్స్‌గారు, కల్నల్ ఎన్.ఆర్.కె.రావుగారు, కల్నల్ రమణారావుగారు, కల్నల్ వి.వి.ఎస్.రావుగారు, ప్రముఖ వ్యాపారవేత్తసుభాష్‌అగర్వాల్‌గారు( ప్రెసిడెంట్ ఆఫ్ క్లాత్‌మర్చంట్ అండ్ కట్‌పీస్‌అసోసియేషన్ ఆఫ్‌హైదరాబాద్). **4.మియాపూర్(హైదరాబాద్):**కార్తీకదీపోత్సవ కార్యక్రమంలో కేక్‌కట్‌చేస్తూ బి.కె.మంజుబెహన్‌జీ,బి.కె.సత్యనారాయణభాయ్‌జీ, బి.కె. నీలిమగారు,బి.కె.వనితగారు,బి.కె.సునితగారు,బి.కె.డా॥సురేందర్‌గారు,బి.కె.ఉమాపతిగారు,బి.కె.శ్రీనివాస్‌గారు, (ఇన్‌సెట్‌లో కార్యక్రమానికి విచ్చేసిన కార్పొరేటర్‌జగదీశ్వరగౌడ్‌గారు). **5.వనపర్తి:** జ్ఞానమార్గంలో 30వసంతాలు పూర్తిచేసుకున్నవారిని సన్మానిస్తూ బి.కె.శోభగారు. **6.బోయిన్‌పల్లి(సికింద్రాబాద్):** సెంట్‌మార్టిన్ ఇంజనీరింగ్‌కాలేజ్‌లో మౌంట్‌అబూనుండి విచ్చేసిన రాజయోగి బి.కె.దిల్‌రెడ్డిగారు విద్యార్థులకు మోటివేషన్‌స్పీచ్ ఇచ్చినఅనంతరం కాలేజిచైర్మన్‌మర్రిలక్ష్మారెడ్డిగారికి ఈశ్వరీయకానుకనిస్తూ బి.కె.ఉమగారు,చిత్రంలోకాలేజ్‌ప్రిన్స్‌పల్ సంతోష్‌కుమార్‌పాత్రగారు. **7.వివేకానందనగర్(సికింద్రాబాద్):** నూతన సంవత్సరంసందర్భంగా ఎమ్మెల్యే అరికెపూడిగాంధీగారికి శుభాకాంక్షలు తెలుపుతూ బి.కె.జ్యోతిగారు,బి.కె.పద్మగారు,బి.కె.సరితగారు, బి.కె.సురభిగారు, బి.కె.మధుగారు, తదితరులు. **8.ద్రాక్షారామం:** జాతీయరైతు దినోత్సవకార్యక్రమంలో దీపప్రజ్వలనచేస్తూ బి.కె.రజనిబెహన్‌జీ, బి.కె.బిందుగారు.